94406 62699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2019-21

'MEDIA IMPACT ON PRESENT DAY EDUCATION'
పై టాపిక్‌తో త్వరలో మీముందుకు 'రాజధాని వార్తలు' 4వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక రానుంది. ఈ సంచికలో భాగస్వామ్యం అయ్యేందుకు సంప్రదించండి.
బోస్ : 94406 62699,
రాజ్ : 98480 89624,
కె.ఆర్ : 92477 28864

# రాజధాని వార్తలు
# RAJADHANI VARTALU

ఐ అండ్ పీఆర్ ద్వారానే ఇక మీడియాకు ప్రకటనలు... వివిధ ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లో ప్రభుత్వ పరిధిలోని ఇతర సంస్థలు నేరుగా ప్రకటనలు జారీ చేయకూడదని ఐ అండ్ పీఆర్ కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

అమరావతి సంపుటి : 5 సంచిక : 1, పేజీలు 4, వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ ' రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 14 - ఆదివారం 20 అక్టోబర్, 2019
Amaravati Volume : 5 Issue : 1, Pages 4, Rate : 2.00 ANDHRA PRADESH CAPITAL'S FIRST TELUGU WEEKLY Monday 14- Sunday 20 October, 2019

# పాఠక మహాశయులకు నమస్సుమాంజలి

'రాజధాని వార్తలు' ప్రారంభించి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఇంతవరకు సహాయ సహకారాలందించిన పాఠక మహాశయులకు నమస్సుమాంజలి ఘటిస్తున్నాం. నిఖార్సైన జర్నలిజం అందించి, ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా, తెలుగు రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవడానికి అహరహం కృషిచేస్తూనే ఉన్నాం. అయితే రాజధాని ప్రాంతంగా ప్రకటించిన అమరావతిలో మౌలిక సదుపాయాలు ఇప్పటికీ లేవు. అందునా పత్రికలకు సంబంధించి ఎటువంటి ప్రోత్సాహాలు శూన్యం. అయినప్పటికీ ఈ ప్రాంత అభివృద్ధి, మార్పులను ఎప్పటికప్పుడు పాఠకుల ముందు ఉంచుతున్నాం. పరిపాలనా తీరును ప్రజల పక్షంగా చర్చిస్తున్నాం. వార్తా పత్రిక అంటేనే ప్రతిరోజు చరిత్రను నమోదు చేయడమే.. దాన్ని బాధ్యతాయుతంగా నిర్వహిస్తున్నామని చెప్పకోవడానికి గర్వపడుతున్నాం. పత్రిక ప్రారంభించగానే ఏ పార్టీ.. ఏవర్గం.. అని ప్రజల మనస్సుల్లో పాతుకుపోయిన ప్రశ్నల్ని మాముందుంచినప్పుడు మేము ఉత్తమ జర్నలిజాన్ని మాత్రమే అందిస్తాం.. ఎటువంటి పక్షపాతం, కొమ్ముకాసే పత్రిక కాదని సగర్వంగా ప్రకటిస్తున్నాం. అన్ని పత్రికలకు మాదిరిగానే ఇక్కడకూడా అనేక సమస్యలు ఉన్నాయి. ముఖ్యమైన సమస్య రిపోర్టర్లు, సబ్ఎడిటర్లు, లేఅవుట్ మేకర్లు ఇక్కడకు రావడం ఇబ్బందులతో కూడిన వ్యవహారం. అయినప్పటికీ రాజధాని ప్రాంతం రాయపూడిలోనే పత్రికను నడపాలనే ధృడ దీక్షతో ఇక్కడివారికే ఆయా రంగాల్లో శిక్షణనిచ్చి పత్రికను ప్రచురిస్తున్నాం. ప్రతి వారం స్థానిక, జాతీయ, అంతర్జాతీయ అంశాలపై సమీక్షలను ప్రజల ముందుంచుతున్నాం... మీపత్రిక పెద్దపత్రికలతోపాటు అన్ని అంశాలను ప్రచురిస్తుందని, నిష్పక్షపాతంగా ప్రచురిస్తున్న సమీక్షలు బాగుంటున్నాయని మెచ్చుకుంటున్న పాఠకులకు మా అభినందనలు తెలుపుకుంటున్నాం. కార్పొరేట్ పత్రికలు వేళ్లూడుకొన్న ఈరోజుల్లో చిన్నపత్రికలు మనగలగడం అత్యంత కష్టం. దీనికి ప్రజల, సంస్థల, ప్రభుత్వాల సహాయసహకారాలు ఎంతో అవసరం. రాజధానిలో నెలకొల్పిన ఈ పత్రికను తమదిగా భావించి చరిత్రను నమోదు చేసే ప్రక్రియలో అందరూ భాగస్వామ్యులై ఈ ప్రాంత అభివృద్ధికోసం పాటుపడాలని పత్రికాముఖంగా విజ్ఞప్తి చేస్తూ...

మీ

హుస్సేన్ ఖాన్
ఎడిటర్

## గత ప్రభుత్వ తప్పులకు గతి తప్పిన నిజ సమయ పాలన

REAL TIME GOVERNANCE

**రాజధాని వార్తలు, అమరావతి :** వందల కోట్లు ఖర్చుపెట్టి ప్రపంచంలోనే అత్యాధునిక నిజసమయ పాలనా వ్యవస్థను నిర్మించాను అని గొప్పలు పోయిన చంద్రబాబు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, బిల్ క్లింటన్, రతన్ టాటా, అంబానీ లాంటి అతిరథమహారథులకు తన గొప్పతనాన్ని వర్ణించి, తిరుపతి లడ్డు, శాలువాలతో సత్కరించి పొగిడి పొగిడించుకొన్న తీరు. ఆ మత్తుతో వచ్చిన కిక్ తో పులకించిన మీడియా, పరవసించిన టీడీపీ ప్రభుత్వం. ఇది గత ప్రభుత్వ ఆంధ్రప్రదేశ్ సైబర్/ఫైబర్ ముఖచిత్రం.



నిజ సమయ పాలన అంటే సూక్ష్మ స్థాయిలో సమాచారం సేకరించి, క్రోడీకరించి రాబోయే రోజుల్లో ఏమి జరగబోతుందో ప్రజలకు చెప్పి తగువిధంగా సమస్యలకు పరిష్కారం చూపడానికి చేసే ప్రయత్నం. ఇటువంటి చక్కటి సదుపాయాన్ని ప్రచార పిచ్చతో చంద్రన్న న్యూయార్క్ లో కూర్చుని మా వీధిలో దీపం వెలిగిందో లేదో పర్యవేక్షణ చేస్తున్నాను, ఇది ప్రపంచ వింత, అమెరికాలో కూడా ఇటువంటి టెక్నాలజీ లేదు అని చెప్పడం నిపుణులను నివ్వేర పోయేలా చేసింది. నవ్వాలో ఏడవాలో తెలియని తికమకలో మనకెందుకులే కొడితే వచ్చే నష్టం లేదులే అనికొట్టిన చప్పట్లు, అవి నిజమని నమ్మి అసలు విషయాన్ని పక్కతోవ పట్టించిన తీరు. ఎదా రాజా తదా ప్రజ అన్న చందంగా కుప్పంలో కోతుల బెడద,పలమనేరులో పంది ఈనింది అనే స్థాయికి టెక్నాలజీని దిగజార్చి, నవ్వులపాలు చేసిన వ్యవస్థ.

దీనికి మూలకారణం, పారదర్శక పాలనకు పునాదిలాంటి "నిజ సమయ పాలన" కొందరి కబంధ హస్తాలలో చిక్కుకొని బక్కచిక్కి బ్రతుకీడుస్తున్న స్థితికి రావడమే. ఏదో సామెత చెప్పినట్టు ఆవు మనది పాలు పక్కింటి వాళ్ళవి అన్నట్టు, ప్రభుత్వం కొన్ని సర్వర్లు అడ్రస్ కూడా సరిగ్గా లేని సంస్థకి అప్పజెప్పి, సేవారుసుము పేరుతో ప్రతి నెలా పదుల కోట్లు పందేరం చేయడం కంచే చేను మేసినట్టు ఉంది. అమెజాన్, గూగుల్ లాంటి దిగ్గజాలు టెక్నాలజీకే పాఠాలు నేర్పిన నాయడుగారికి ఎందుకు గుర్తుకురాలేదో ? ఇటువంటి తలాతోకాలేని తప్పుడు వ్యవస్థ వారసత్వంగా సంక్రమించిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 4 నెలల్లో ఏమిచేయగలదు? ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రక్షాళన చేయడానికి కొంత సమయం పడుతుంది. డాష్ బోర్డులో చూపిస్తున్న విషయాలు చూస్తే ఎవరికైనా మతి భ్రమిస్తుంది. ఉదాహరణకు కడప జిల్లా మెట్ట ప్రాంతాల్లో భూగర్భ జలం 20 అడుగులలోపు ఉంది అని చూపించడం, అనంతపూర్ పట్టణం లో రోజుకి 18.7 మిలియన్ లీటర్ల నీటి సరఫరా లక్ష్యానికి గాను 0.7 మిలియన్ లీటర్లు అంటే కేవలం 4% పంపిణీకి మొత్తం ఉన్న 1513 ట్యాంకర్లు వినియోగించినట్టు చూపడం, ప్రశ్నలకు జవాబు చెప్పలేని పరిస్థితి, ఇది గత పాలకులు మిగిల్చిన దుస్థితి.

పాదర్శక పాలనకు పట్టుకొమ్మలాంటి నిజ సమయ పాలన, ఈప్రగతి పరిస్థితి శే్రత్రస్థాయిలో ఇంత ఘోరంగా ఉండడం రాష్ట్రానికి మంచి పరిణామం కాదు. యుద్ధప్రాతిపాదికన మార్పులు తేవలసిన అవసరం ఉంది. సంబంధిత శాఖ ఉన్నతాధికారులకేకాక, ప్రభుత్వ సలహాదారులకుకూడా ఇది ఒక పెద్ద ఛాలెంజ్.

### ఆ పోస్టింగులకూ నాకూ ఎటువంటి
## సంబంధం లేదు : చెవిరెడ్డి



**రాజధాని వార్తలు, తిరుపతి :** మెగాస్టార్ చిరంజీవిగారిపై నా అభిమాన సంఘం పేరిట సోషల్‌మీడియాలో సర్క్యులేట్ అవుతున్న వార్తల్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఆ పోస్టింగులకూ నాకూ ఎటువంటి సంబంధం లేదు. నాకు ట్విట్టర్ అక్కౌంట్లు కాని, ఫేస్‌బుక్ అక్కౌంట్లుగాని లేవు. నేను తిరుపతి అర్బన్‌డెవలప్‌మెంట్ అథారిటీ (తుడా) ఛైర్మన్‌గా ఉన్నరోజుల్లో చిరంజీవిగారు ఎమ్మెల్యేగా ఉండేవారు. అప్పటినుంచి ఆయనతో నాకు సత్సంబంధాలే ఉన్నాయి. శ్రీ వైయస్.జగన్మోహన్‌రెడ్డిగారికీ, శ్రీ చిరంజీవిగారికీ మధ్య సంత్సబంధాలు ఉండకూడదన్న క్షుద్ర ఆలోచనలతో తెలుగుదేశంపార్టీయే ఈ దుష్ప్రచారానికి పూనుకుంది. నాకు అభిమాన సంఘాలు అంటూ లేవు. అభిమాన సంఘాలు అంటూ ఉంటే.. శ్రీ జగన్‌గారికి మాత్రమే ఉంటాయి. నేనూ జగనన్న అభిమానినే. నా అభిమాన సంఘం పేరుమీద చలామణి అవుతున్న పోస్టింగుల్ని తక్షణం తొలగించాల్సిందిగా విజ్ఞప్తిచేస్తున్నాను.

**పాఠకులు విజ్ఞప్తి**
దసరా పండుగ సెలవు సందర్భంగా గత వారం రాజధాని వార్తలు పత్రిక వెలువడలేదు.

## మంగళగిరి కేంద్రంగా మెగా మున్సిపల్ కార్పొరేషన్

- మంగళగిరి ,తాడేపల్లి మున్సిపల్,రూరల్ ప్రాంతాల విలీన ప్రక్రియ ప్రారంభం

**రాజధాని వార్తలు, మంగళగిరి :** అమరావతి పరిధిలో ఉన్న మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ పట్టణాలను ఏకం చేయటంతో పాటుగా



మంగళగిరి రూరల్ పరిధిలో ఉన్న 14 గ్రామాలను, తాడేపల్లి పరిధిలో ఉన్న 10 గ్రామాలను కూడా ఈ పరిధిలోనికి తీసుకొచ్చేలా ఓ భారీ ప్రణాళిక సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ సమాచార అందింది. గత ఐదేళ్లుగా రాజధాని ముఖ్య ద్వారాలు అంటూ తాడేపల్లి, మంగళగిరి మున్సిపాలిటిలను మభ్యపెడుతూ ఏమాత్రం ఈప్రాంతాల అభివృద్ధికి టిడిపి ప్రభుత్వం ప్రయత్నించకపోవడంతో ఈ ప్రాంతాలు త్రిశంకు స్వర్గంలో ఉన్నాయి. గత ప్రభుత్వం తుళ్ళూరునే కేంద్రంగా పేర్కొంటూ వివిధ ప్రణాళికలు రూపొందించడం, వాటిని అమలు చేయటంలో విఫలంకావడాన్ని వైసీపీ ప్రభుత్వం గమనించింది. శివరామ కృష్ణన్ కమిటీ నివేదికను సమర్థిస్తూ, పంటభూములలో కాంక్రీటు భవన నిర్మాణాలను తొలినుంచి వ్యతిరేకిస్తూవస్తున్న వైసీపీ రాజధాని మార్పు విషయంలో తర్జన భర్జన పడుతున్న విషయం విదితమే. కర్ర విరగకుండా పాము చావకుండా రాజధానిని ఏర్పాటు చేసే విషయంలో భాగంగా తాడేపల్లి, మంగళగిరి మున్సిపల్ పట్టణాలపైదృష్టి సారించినట్టుగా తెలుస్తోంది. వాస్తవానికి తాడేపల్లి, మంగళగిరి పట్టణాలు జాతీయ రహదారికి దగ్గరగా ఇప్పటికే 40శాతం అభివృద్ధి చెందిన పట్టణాలుగా ఉన్నాయి.

మౌలిక సదుపాయలను యుద్ధపాతిప్రతిక మీద అభివృద్ధి చేసి గుంటూరు, విజయవాడ నగరాల నడుమ ఈ మెగా మున్సిపల్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లుగా సమాచారం అందింది. ఈ నేపథ్యంలో ఇటీవల తాడేపల్లిలోని ముఖ్యమంత్రి నివాస గృహంలో

- మిగతా 2 లో

## మోదీ-జిన్‌పింగ్ భేటీ : కీలక ప్రకటన



**రాజధాని వార్తలు, చెన్నై :** భారత ప్రధాని నరేంద్రమోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భేటీ నేపథ్యంలో కశ్మీర్ అంశంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. మోదీ-జిన్‌పింగ్ అనధికార శిఖరాగ్ర భేటీలో కశ్మీర్ అంశం ప్రస్తావనకు రాలేదని భారత విదేశాంగ కార్యదర్శి విజయ్ గోఖలే స్పష్టం చేశారు. కశ్మీర్ భారత అంతర్గత విషయమన్న మన వైఖరికి అందరికీ సుస్పష్టంగా తెలిసిందేనని ఆయన అభిప్రాయపడ్డారు. అధికార లాంఛనాలకు లేకుండా రెండురోజులపాటు జరిగిన మోదీ-జిన్‌పింగ్ సమావేశాలు ముగిశాయి. ఈ నేపథ్యంలో విదేశాంగ కార్యదర్శి విజయ్ గోఖలే శనివారం మీడియాతో మాట్లాడారు.

'మొదట ఇద్దరు నేతలు 90 నిమిషాలపాటు చర్చించుకున్నారు. ఆ తర్వాత ప్రతినిధులస్థాయి చర్చలు జరిగాయి. అనంతరం మోదీ ఇచ్చిన మధ్యాహ్న విందును జిన్‌పింగ్ స్వీకరించారు. ఈ సదస్సులో భాగంగా మొత్తం ఆరు గంటల పాటు ఇరునేతలు ముఖాముఖి భేటీ అయ్యారు. భారత్, చైనా మధ్య పరస్పర సహకారం, పర్యాటకం, వాణిజ్యం తదితర అంశాలపై అత్యున్నత స్థాయిలో చర్చించేందుకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, చైనా ఉపాధ్యక్షుడు హు చున్‌హువా దీనిపై చర్చించనున్నారు' అని ఆయన తెలిపారు. ప్రధాని మోదీని జిన్‌పింగ్ చైనాకు ఆహ్వానించారని, మోదీ కూడా అంగీకరించారని, త్వరలోనే ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఖరారు చేస్తామని విజయ్ గోఖలే వెల్లడించారు.

**మోదీ థ్యాంక్స్..**
అనధికార శిఖరాగ్ర చర్చలు ముగిసిన

- మిగతా 2 లో

## టీడీపీ, వైసీపీలది అదేబాట బీజేపీ నేతల ఆగ్రహం






# అమెరికాలో తొలి తెలుగు మహిళా సంఘం



- అమెరికాలో మహిళల కోసం ఏర్పాటైన తొలి తెలుగు సంఘం, వేటా (వుమెన్ ఎంపవర్ మెంట్ తెలుగు అసోసియేషన్.)
- అమెరికాలో గ్రాంట్ గా జరిగిన వీటా ప్రారంభోత్సవ కార్యక్రమం
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన బతుకమ్మ సంబరాలు
- ముఖ్య అతిథిగా హాజరైన నటి, లోక్ సభ సభ్యురాలు సుమలత

**రాజధాని వార్తలు, డెస్క్ :** తెలుగు మహిళల వెటా... స్త్రీ ప్రగతి పథమే మా బాట" అనే నినాదంతో.. ఓ సంస్థకు శ్రీకారం చుట్టారు తెలుగు నేలకు చెందిన హనుమండ్ల ఝూన్సీ రెడ్డి. మహిళా సాధికారతే లక్ష్యంగా మహిళలతోనే రంగంలోకి దిగిన.. ఆ సంస్థ పేరు వుమెన్ ఎంపవర్ మెంట్ తెలుగు అసోసియేషన్. మొట్టమొదటి సారిగా అమెరికాలో మహిళలకోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక ఇది. మహిళా సాధికారత కోసం అనేక వినూత్న కార్యక్రమాలను చేపట్టాలనే ఉద్దేశంతో వీటా ని ఒక సంఘంగా తీర్చిద్దిద్దారు ఛైర్మన్ ఝూన్సీ రెడ్డి. మహిళా హక్కుల పరిరక్షణ, భద్రత, మహిళల అభివృద్ధి కోసం, ముఖ్యంగా మహిళా సాధికారిత కోసం, అమెరికాలో మెట్టమొదటి సారిగా ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలనే విన్నూత ఆలోచనతో శ్రీకారం చుట్టిన ప్రత్యేక వేదికే వెటా. మహిళా సాధికారత దిశగా అడుగులు వేసే క్రమంలో స్వశక్తి దిశగా మహిళలను ముందుకు నడిపించాలి. ఈ నినాదంతోనే వెటా రంగంలోకి దిగింది. ప్రస్తుతం అమెరికాలో మన తెలుగోళ్ల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రముఖ సంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా మహిళలకు అండదండగా నిలిచేలా వెటాను తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకున్నారు ఝూన్సీ రెడ్డి. స్త్రీ ప్రగతే ప్రధాన లక్ష్యంగా ఏర్పడిన వుమన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ - వెటా ప్రారంభోత్స కార్యక్రమం సెప్టెంబర్ 29 న గ్రాండ్‌గా జరగింది. వెటా లాంచింగ్ ఫంక్షన్ మిల్పిటాస్‌లోని ఇండియన్ కమ్యూనిటీ సెంటర్‌లో అట్టహాసంగా నిర్వహించారు. అంబరీష్ సతీమణి, ప్రముఖ బహుభాషా నటి, తెలుగింటి ఆడపడుచు, లోక్ సభ సభ్యురాలు సుమలత ఈ

- మిగతా 2 లో

## మోదీ-జిన్‌పింగ్ భేటీ : కీలక ప్రకటన

(మొదటిపేజీ తరువాయి)

అనంతరం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు ప్రధాని మోదీ ట్విటర్‌లో చైనీస్ భాషలో కృతజ్ఞతలు తెలిపారు. భారత్ వచ్చినందుకు జిన్‌పింగ్‌కు థాంక్స్ చెప్పిన మోదీ.. చెన్నై వారధిగా భారత-చైనా సంబంధాలు గొప్పగా ముందుకుసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ముగిసిన జిన్‌పింగ్ పర్యటన**

రెండు రోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన జిన్‌పింగ్ తన పర్యటన ముగించుకున్నారు. ఈ సందరరేగా ప్రధాని మోదీ జిన్‌పింగ్ కాన్వాయ్ వద్దకు స్వయంగా వెళ్లి ఆయనను సాగనంపారు. ఈ సందరరేగా జిన్‌పింగ్ మాట్లాడుతూ.. భారత ప్రధాని మోదీతో చర్చలు సంతృప్తికరంగా సాగాయన్నారు. మోదీ ఆతిథ్యం తమను ఎంతగానో ఆకట్టుకుందని అన్నారు. ఈ పర్యటన అనంతరం చైనా అధ్యక్షుడు నేరుగా నేపాల్ పర్యటనకు వెళ్లనున్నారు.

## 21, 22 తేదీల్లో శ్రీకాకుళం జిల్లాలో చంద్రబాబు పర్యటన



**రాజధాని వార్తలు, శ్రీకాకుళం :** ఈనెల 21, 22 తేదీల్లో టీడీపీ అధినేత చంద్రబాబు జిల్లాలో పర్యటించనున్నారని ఆ పార్టీ సీనియర్ నేత కళా వెంకట్రావు తెలిపారు. నియోజకవర్గాల వారీగా పార్టీ పరిస్థితిపై చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. అధికార పార్టీ నేతలు విపక్ష నేతలను వేధిస్తున్నారని ఆరోపించారు. బోటు ప్రమాదంపై జ్యుడిషియల్ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇసుక కొరతతో భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారన్నారు.

## అర్బన్ ఎస్పీని కలిసిన వర్ల రామయ్య



**రాజధాని వార్తలు, గుంటూరు :** అర్బన్ ఎస్పీని టీడీపీ నేత వర్ల రామయ్య కలిశారు. టీడీపీ నేతలపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడుతున్న.. ఎన్‌ఆర్‌ఐ ప్రభాకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. 49 ఫిర్యాదులు ఇచ్చినా ఇంతవరకు స్పందన లేదని, తక్షణమే ప్రభాకర్‌రెడ్డిని అరెస్ట్ చేయాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.



**రాజధాని వార్తలు, మచిలీపట్నం : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ అయూబ్ ఖాన్**

## ఈ సృష్టిలో గొప్పవరం ఆడబిడ్డే....

ప్రశేనజిత్తు అనే మహారాజు బుద్ధుని సమక్షంలో ఉండగా తనకు కూతురు జన్మించిందన్న వార్తనందుకుని చాలా విచారంగా ఉండిపోతాడు....ఇది గమనించిన తథాగత బుద్ధుడు ఇలా అంటాడు..."రాజా....ఆడబిడ్డ పుట్టిందని విచారపడాల్సిన అవసరం లేదు. ఈ సృష్టి,స్త్రీత్వానికి ప్రతీక... వంశాంకురాలను సృష్టించే బలం ఆడది. ఓర్పు,సహనం, జ్ఞానం,మార్ధవ్యం,మాతృత్వం,ధీరత్వం అనే గొప్ప లక్షణాలున్న ఏకైక అణువు ఈ సృష్టిలో స్త్రీయే... ఆడశిశువును పొందటం ఓ జీవన సార్థకత. వెళ్లు నీ బిడ్డను దర్శించు" ఇదీ ఆడ బిడ్డపై బుద్ధుడి అభిప్రాయం..ఆర్యులు ఈ సమాజానికి స్త్రీ ద్వేషాన్ని నేర్పిన మీదట స్త్రీలను చిన్నచూపుతో మంటల్లో కాల్చుతూ, బలిపశువును చేస్తున్న కాలంలో.. 2500 ఏళ్లనాడు బహుశా స్త్రిని గురించి ఇంత విప్లవాత్మకంగా,సైంటిఫిక్‌గా ప్రటించిన సందేశం ఇదే మొదటిది కావొచ్చు. ఈ సృష్టిలో గొప్పవరం ఆడబిడ్డే....

## జమ్మూకశ్మీర్‌లో మరో కీలక పరిణామం

**ఎల్లుండి నుంచి పోస్ట్ పేయిడ్ మొబైల్ సేవలు**

**శ్రీనగర్ :** జమ్మూకశ్మీర్‌లో పూర్తిస్థాయి ఆంక్షల సడలింపు దిశగా మరో కీలక ముందడుగు పడింది. సోమవారం నుంచి కశ్మీర్‌లో పోస్ట్ పేయిడ్ మొబైల్ సేవలు తిరిగి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు జమ్మూకశ్మీర్ యంత్రాంగం శనివారం కీలక ప్రటకన చేసింది. సోమవారం మధ్యాహ్నం నుంచి పోస్ట్ పెయిడ్ మొబైల్ సేవలు ప్రారంభమవుతాయని, దీంతో రాష్ట్రంలో 99శాతం ఆంక్షలు ఎత్తివేసినట్టు అవుతుందని రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ ప్రధాన సెక్రటరీ రోహిత్ కన్సాల్ తెలిపారు. నిజానికి శనివారం నుంచే పోస్ట్ పేయిడ్ మొబైల్ సేవలు ప్రారంభం కావాల్సి ఉండగా చివరినిమిషంలో తలెత్తిన సాంకేతిక సమస్యల వల్ల సోమవారానికి వాయిదా వేశారు.

ఇక, ఇంటర్నెట్ సేవల పునరుద్ధరణకు మరికొంత సమయం పట్టే అవకాశం కనిపిస్తోంది. ఆర్టికల్ 370 రద్దు అనంతరం ఆందోళనలు చెలరేగకుండా కేంద్రం జమ్మూకశ్మీర్‌లో పెద్ద ఎత్తున ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఇంటర్నెట్, మొబైల్ సేవలను కూడా ప్రభుత్వం నిలిపివేసింది. అయితే, కశ్మీర్‌లో పరిస్థితులు క్రమంగా కుదుటపడుతుండటంతో దాదాపు 90శాతం ఆంక్షలను క్రమంగా ఎత్తివేస్తూ వచ్చింది. దీంతో కశ్మీర్‌లో పర్యాటకుల సంఖ్య క్రమంగా పెరిగే అవకాశం కనిపిస్తోంది.

## కేంద్రం సబ్సిడీలు కల్పిస్తే బాగుంటుంది

**రాజధాని వార్తలు, అమరావతి :** సోలార్, విండ్ పవర్‌ల కారణంగా ఏటా రూ. 5 వేల కోట్ల భారం పడుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు



కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్కే సింగ్‌కు మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి లేఖ రాశారు. 'సోలార్, విండ్ పవర్‌ల కోసం యూనిట్‌కు రూ. 3.55 భారం పడుతోంది. రాష్ట్రంలో ఏడాదికి 60 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం ఉంటే అందులో 15 వేల మిలియన్ యూనిట్లు సోలార్,

## కేంద్ర విద్యుత్‌మంత్రి ఆర్కేసింగ్‌కు బాలినేని లేఖ

**రాజధాని వార్తలు, అమరావతి :** కేంద్ర విద్యుత్‌మంత్రి ఆర్కేసింగ్‌కు మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి లేఖ రాశారు. సోలార్ విద్యుత్ కొనుగోలు వల్ల రాష్ట్రానికి తీవ్రనష్టమని, సోలార్, విండ్ పవర్ కారణంగా ఏటా రూ.5వేల కోట్ల భారం పడుతుందని లేఖలో పేర్కొన్నారు. గత నాలుగేళ్లుగా పరిమితికి మించి సోలార్, విండ్ పవర్ కొంటున్నామని, సోలార్, విండ్ పవర్‌కి కేంద్రం సబ్సిడీలు ఇవ్వాలని కోరారు. విద్యుత్‌రంగంలో సంక్షోభాన్ని అధిగమించేందుకు చర్చలు జరుపుతున్నామని తెలిపారు. విద్యుత్‌రంగంలో సంక్షోభానికి పరిష్కారం కోసం కేంద్రం కమిటీ వేయాలని బాలినేని శ్రీనివాసరెడ్డి లేఖ కోరారు.

## రోజుకు 35వేల టన్నుల ఇసుక సరఫరా



**రాజధాని వార్తలు, అమరావతి :** రాష్ట్రంలో ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధికారులను హెచ్చరించారు. జాయింట్ కలెక్టర్లు, మైనింగ్ అధికారులతో నూతన ఇసుక పాలసీపై శనివారం సచివాలయంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వర్క్ షాప్ నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రజలకు ఇసుక వల్ల ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ప్రస్తుతం రోజుకు 35వేల టన్నుల ఇసుక సరఫరా జరుగుతోందని, దీనిని రోజుకు లక్ష టన్నులకు పెంచాలని పేర్కొన్నారు. గత మూడు నెలలుగా వరద పరిస్థితి కొనసాగుతుండటం వల్ల ఇసుక తవ్వకాలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని, వరదలు తగ్గే వరకు ప్రత్యామ్నాయంగా పట్టాదారు భూముల్లోని ఇసుకపై ద ృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే ఇసుక తవ్వకాల కోసం జిల్లాల నుంచి పట్టాదారులు దరఖాస్తులు సమర్పిస్తున్నారని, తక్షణం ఈ దరఖాస్తులను ఆమోదించి.. ఇసుక తవ్వకాలు ప్రారంభించాలని మంత్రి పెద్దిరెడ్డి ఆదేశించారు.

అదేవిధంగా ఇసుక సరఫరాపై జాయింట్ కలెక్టర్‌లకు బాధ్యతలు అప్పగించామని తెలిపారు. అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారని వెల్లడించారు. రీచ్ లకు అనుగుణంగా ఇసుక స్టాక్ పాయింట్‌లను గుర్తించాలని, ఓపెన్ రీచ్‌లో వరద పరిస్థితి కారణంగా ఇసుక తవ్వకాలు చేయలేకపోతున్నామని అన్నారు. గత మూడు నెలలుగా కృష్ణానదిలో వరద పరిస్థితి కొనసాగుతోందని, జలాశయాల్లో, స్థానిక జలవనరుల్లో మేటవేసిన ఇసుక నిల్వలను గుర్తించాలని, వీటిని బయటకు తీయడం వల్ల జలాశయాల నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుండటంతోపాటు ఇసుక సరఫరా మెరుగవుతుందని మంత్రి తెలిపారు.

మెదటి, రెండు, మూడు గ్రేడ్ లలోని రీచ్‌లలో ట్రాక్టర్లకు అనుమతి ఇస్తామని, గ్రామ సచివాలయాల సిబ్బందిని రీచ్‌లవద్ద పెట్టి ఆన్‌లైన్ ప్రక్రియను మరింత సరళతరం చేయాలని పెద్దిరెడ్డి అధికారులకు సూచించారు. మైనింగ్ అధికారులు జిల్లా జాయింట్ కలెక్టర్ లతో సమన్వయం చేసుకోవాలని, ఇసుక లభ్యత వున్న జిల్లాల్లో స్థానికుల అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకున్న సంబంధిత జిల్లా వాసులకు కొంత వరకు ఇసుకను రిజర్వు చేయాలని, ఇసుక అవసరాల కోసం ఆన్‌లైన్ లో వస్తున్న దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని మంత్రి పెద్దిరెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## 'రైతు భరోసా'కు కసరత్తు పూర్తి : వ్యవసాయ శాఖ కమిషనర్




**రాజధాని వార్తలు, అమరావతి :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల్లో భాగంగా హామీ ఇచ్చిన 'రైతు భరోసా' పథకం అమలుకు తగిన కసరత్తును పూర్తి చేశామని వ్యవసాయ శాఖ కమిషనర్ అరుణ్‌కుమార్ శనివారం వెల్లడించారు. వెబ్‌ల్యాండ్ రికార్డు ఆధారంగా గుర్తించిన లబ్ధిదారుల జాబితాను అన్ని గ్రామ పంచాయితీల్లో పొందుపరిచామని ఆయన పేర్కొన్నారు. అర్హులైన రైతులకు ఏడాదికి రూ. 12500 సహాయం అందించే ఈ పథకం లబ్ధిదారుల తొలి జాబితాను ఆదివారం సాయంత్రం ఖరారు చేస్తామని తెలిపారు.

అక్టోబరు 15వ తేదీన ఆధార్‌తో అనుసంధానమైన బ్యాంకు ఖాతాల్లో పెట్టుబడి సహాయం అందిస్తామని, 15 తర్వాత కూడా సమస్యలున్న రైతులకు వాటి పరిష్కారం కోసం తగిన సమయం ఇవ్వాలనుకుంటున్నట్టు అరుణ్‌కుమార్ తెలియజేశారు. కౌలు రైతులకు కూడా పెట్టుబడి సహాయం అందించే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. రైతుల సంక్షేమం కోసం ఎన్ని వేల కోట్లు ఖర్చయినా వెనుకాడవద్దని ముఖ్యమంత్రి ఆదేశించినట్టు కమిషనర్ తెలిపారు.

## మంగళగిరి కేంద్రంగా మెగా మున్సిపల్ కార్పోరేషన్

(మొదటిపేజీ తరువాయి)

మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ స్థాయి విస్తృత సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హాజరై సంభదిత అధికారుల సూచనలను స్వీకరిస్తూ మరికొన్ని సూచనలు ఆయనే స్వయంగా జత చేస్తూ ఈ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఈ సమావేశంలో కీలక పాత్ర పోషించారు. రానున్న ఐదేళ్ళ మంగళగిరి నియోజకవర్గ స్వరూపాన్ని మార్చి వేయనున్నట్లుగా తన సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లుగా తెలియవచ్చింది. ఇప్పటికే 40 నుండి 50 శాతం వరకు అభివృద్ధి చెంది ఉన్న ఈ పట్టణాలను 100 శాతం అభివృద్ధి చేయటం పెద్ద కష్టమేమికాదని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం రూ.1500 నుండి 2000 కోట్ల వరకు నిధులను కేటాయించేందుకు ముఖ్యమంత్రి సంసిద్ధత వ్యక్తం చేసినట్లుగా సమాచారం అందింది. ఇప్పటికే వివిధ గ్రామాల విలీనా ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. అవసరమైతే నాగార్జున యూనివర్శిటీని కూడా రాష్ట్ర పరిపాలనా విభాగాలకు ఉపయోగించేందుకు ఆలోచనలు సాగిస్తున్నట్లుగా సమాచారం ఉంది. ఇక ల్యాండ్ పూలింగ్‌కు తీసుకున్న భూములను ప్రభుత్వం వివిధ వర్గాలకు ఇచ్చిన హామీల మేరకు గృహ నిర్మాణలను చేపట్టనున్నట్లుగా తెలిసింది. ఈ పథక రచన భారాన్ని ముఖ్యమంత్రితో పాటుగా మున్సిపల్ మంత్రి బొత్స సత్యన్నారాయణ, మంగళగిరి ఎమ్మెల్యే ఆర్.కె యుద్ధ ప్రాతిపధికన స్వీకరించినట్లుగా విస్వసనీయంగా సమాచారం అందింది. ఇలా జరిగితే రాజధానిని మారుస్తాన్నారన్న టీడీపీ పార్టీ విమర్శలను కూడా సమర్థవంతంగా తిప్పికొట్టవచ్చునని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఎందుకంటే మంగళగిరి, తాడేపల్లి ప్రాంతాలను గత ప్రభుత్వం కూడా రాజధాని ప్రాంతాలుగా ప్రకటించింది. ఇక జరగనున్న పరిణామాలను వివిధ పార్టీలు, అమరావతి ప్రాంత ప్రజలు, ఎన్నారైలు, ఇన్వెస్టర్లు, మంగళగిరి, తాడేపల్లి ప్రాంతాల ప్రజలు ఉత్కంఠ భరితంగా ఎదురుచూస్తున్నారు.

## ప్రజల ముందుకు ప్రభుత్వ కార్యక్రమాలు-దేవులపల్లి అమర్

**రాజధాని వార్తలు, అమరావతి :** ప్రభుత్వ ప్రతిష్టను ఇనుమడింప చేసే విధంగా పనిచేస్తానని, ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను ప్రజల ముందుకు తీసుకెళ్ళేందుకు కృషి చేస్తానని జాతీయ మీడియా, అంతర్రాష్ట్ర వ్యవహారాల సలహాదారు దేవులపల్లి అమర్ అన్నారు.

స్థానిక ప్రెస్‌క్లబ్ లో శుక్రవారం జాతీయ మీడియా, అంతర్రాష్ట్ర వ్యవహారాల సలహాదారుగా నియామకమైన దేవులపల్లి అమర్ కు ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సంఘాన్ని రెండుగా విడిపోవడానికి తాము అంగీకరించలేదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రం రెండుగా విభజన అయిన తర్వాతే రెండుగా చేయాలని స్పష్టం చేశామన్నారు. ఆంధ్ర గురించి తాను ఎప్పుడూ వ్యతిరేకంగా మాట్లాడలేదన్నారు. జర్నలిస్టు నాయకులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తమ ఉద్యమ సహచరుడుకు ప్రభుత్వం ఇచ్చిన పదవి సమంజసమన్నారు. జర్నలిస్టులకు ఏ పదవి ఇచ్చినా జర్నలిస్టుల సంక్షేమానికి అమర్ నిరంతరం శ్రమిస్తూనే ఉంటాడని ఆయన



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వానికి మీడియా సలహాదారుగా జర్నలిస్టులు అవసరమని, మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ కాలం నుంచి నేటి వరకు కేంద్ర ప్రభుత్వంలో కూడా మీడియా సలహాదారులను నియమించుకుంటున్నారన్నారు. బ్యూరో క్రాట్స్ కాకుండా జర్నలిజం నుంచి వచ్చిన నిష్ణాతులు అయితే ప్రభుత్వానికి ఉపయుక్తంగా ఉంటుందన్నారు. 1976 లో పత్రికా రంగంలో అడుగుపెట్టిన తొలి రోజునే ఏపీయూడబ్ల్యూజే సభ్యునిగా చేరానన్నారు. ఆనాటి నుండి జర్నలిస్టుల సమస్యల పక్షాన నిలబడినందునే గత 43 సంవత్సరాలుగా జర్నలిస్టుల గుండెల్లో నిలచానన్నారు. తాను జర్నలిస్ట్ వృత్తిలో నిబద్ధత, ఖచ్చితంగా ఉన్న కారణంగానే అనేక ఉద్యోగాలను వదులుకున్నారన్నారు. జర్నలిస్ట్ లు ఎక్కడ ఉన్నా వారికి కుల, మత ప్రాంతీయ బేధాలు ఉండవన్నారు. అందుకు ఉదాహరణ కాదుగాని శ్రీకాకుళం ప్రాంతానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మణికొండ చలపతిరావు విగ్రహాన్ని హైదరాబాద్ జర్నలిస్ట్ కాలనీలో నెలకొల్పి ప్రతి యేడాది వారి జయంతి రోజున పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్నామన్నారు. తెలంగాణ ఉద్యమం ఉచ్ఛస్థాయిలో ఉన్న సమయంలో జర్నలిస్ట్ అన్నారు. పత్రికా స్వేచ్ఛను హరిసే సహించబోవని వారిలో ఆయన ఉంటారన్నారు.

ఆత్మీయ సమావేశానికి అధ్యక్షత వహించిన ఐవి సుబ్బారావు మాట్లాడుతూ జర్నలిసస్టుల కోసం అనేక ఉద్యమాలు చేసిన దేవుల పల్లి అమర్ జర్నలిస్టుల పక్షపాతి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పలువురు జర్నలిస్టుల నాయకులు జర్నలిస్టుల కోసం దేవులపల్లి అమర్ చేసిన కృషిని కొనియాడుతూ జర్నలిస్టు వృత్తిని, జర్నలిస్టు ఉద్యమాన్ని సమతూకంతో నిర్వర్తించిన వ్యక్తని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవులపల్లి అమర్ ను దుశ్శాలువా, పూల బొకే, మెమొంటోతో సత్కరించారు.

ఆత్మీయ సమావేశంలో జర్నలిస్ట్ సంఘాల నాయకులు అమరనాధ్, ఏ. సురేష్ కుమార్, ఉపేంద్ర, డి.సోమసుందర్, వెంకట్రావు, చందు జనార్ధన్, అంబటి ఆంజనేయులు, టెన్ టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ కే. జయరాజ్, హిందూ రెసిడెంట్ ఎడిటర్ అప్పాజీ, విశాలాంధ్ర ఎడిటర్ ముత్యాల ప్రసాద్, 24×7 సీఈవో వెంకట కృష్ణ, ప్రజాశక్తి ఉపసంపాదకులు గడ్డన్న, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు తదితరులు ప్రసంగించారు.

## ఇంటికొక మొక్క

**రాజధాని వార్తలు, మంగళగిరి :** మానవ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఇంటికొక మొక్క



కార్యక్రమాన్ని జరిపారు. స్థానిక భావనాఋషి స్వామి దేవస్థానం సెంటర్ నందు, రత్నాలచెరువులో, మొక్కలు నాటే కార్యక్రమాని జరిపారు. చెట్లు నాటమని, ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్న చెట్లను నిర్లక్ష్యం చేయవద్దని మానవ సేవా సంస్థ నిర్వహకులు వంగర సురేష్ కుమార్ కోరారు. మీ ఇంటి ముందో, కాంపౌండ్ లోనో, లేదా.. మీకున్న స్థలంలోనూ చెట్లు నాటి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకొమని. ఆయన కొరారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి కమీషనర్ హేమ మాలిని రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

## అమెరికాలో తొలి తెలుగు మహిళా సంఘం

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఒక మహిళగా, పార్లమెంట్ సభ్యురాలుగా.. అటు కళారంగంలోనూ.. ఇటు రాజకీయరంగంలోనూ తనదైన ముద్రను కనబరిచి.. ఉన్నత స్థాయిలో నిలవడానికి ఆమె రాణించిన విధానం గుర్తుచేసుకుంటూ సుమలతకి 'లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు' ను ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్నో కళాత్మకమైన ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఇక సాయంత్రం జరిగిన బతుకమ్మ సంబరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలో మహిళలు పెద్ద



**ప్రసంగిస్తున్న హనుమండ్ల ఝాన్సీ రెడ్డి**

సాధికారతకు అంకితమైన వెటా ప్రారంభోత్స



**ఎంపీ సుమలతతో సుగుణా రెడ్డి, వెటా సభ్యులు**

సంఖ్యలో పాల్గొని.. రంగు రంగుల పూలతో బతుకమ్మలు పేర్చి ఆడి పాడారు. సింగర్ స్వాతి రెడ్డి తెలంగాణ, బతుకమ్మ పాటలతో ఈ కార్యక్రమాన్ని హోరెత్తించారు.

మహిళా సాధికారతే లక్ష్యంగా.. మహిళల కోసం.. మహిళల కోరకు.. మహిళల నడుమ ప్రారంభమైన ఈ వెటా సంబరాలు అంబరాన్ని అంటాయి. ప్రపంచవ్యాప్తంగా తెలుగు మహిళల కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికి వెటా టీమ్ ధన్యవాదాలు తెలిపింది. ఈ కార్యక్రమంలో వెటా సభ్యులు సుగుణా రెడ్డి, స్నేహ వెదుల, శైలజ కల్లూరి, హైమ అనుమండ్ల, అనురాధా ఆలిశెట్టి, రేఖా లిగలా, పద్మిని కంచపి, డా॥ అభితేజా కొండ, జయశ్రీ తేలుగుంట్ల, సాంకేతిక విభాగం నుంచి సాధనా శిలం తదితరులు సేవలందించారు.

# కుటుంబాలపై మద్యం చిచ్చు

మద్యం వల్ల ఎన్నో కుటుంబాలు చిన్నభిన్నమౌతున్నాయి...ఎందరో పిల్లలు అనాథలౌతున్నారు...భారతదేశంలో మద్యంపాన వినియోగం 12 ఏళ్లలో ఎంతో రెట్టింపైంది. దీంతో అనారోగ్యం పాలై చనిపోయే వారి సంఖ్యా కూడా లెక్కకు మించి పెరిగింది. ఇక తెలుగు రాష్ట్రాల గురించి చెప్పుకోవాలంటే మద్యం వినియోగంలో దేశంలోనే నంబర్ వన్ అని డాక్టర్లు ధృవీకరిస్తున్నారు. మద్యం విపరీతంగా తాగుతుండడం వల్ల 2016లో ప్రపంచవ్యాప్తంగా 30 లక్షల మంది చనిపోయారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా నివేదిక (2018 సెప్టెంబర్ 21) వెల్లడించింది. ఆ నివేదిక ప్రకారం ప్రపంచంలో ప్రతి 20 మరణాల్లో ఒకటి మద్యపానం వల్ల సంభవిస్తోందని తెలిసింది. ఇలా అతి మద్యపానం వల్ల చనిపోయిన వారిలో మూడొంతుల మంది పురుషులే. అతి మద్యపానం వల్ల చాలా మంది ప్రజలు, కుటుంబాలు, సమాజాలు తీవ్రమైన పరిణామాలను ఎదుర్కొంటున్నాయి. అతి మద్యపానం వల్ల హింస, గాయాలు, మానసిక సమస్యలు, కేన్సర్, గుండెపోటు తదితర అనారోగ్యాలతో చనిపోతున్నారు. ఈ దుష్పరిణామాలను నియంత్రించేందుకు, ఆరోగ్యవంతమైన సమాజాల అభివృద్ధి చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాల్సిన సమయం ఆసన్నమైందని సూచించారు. అతి మద్యపానం వల్ల చనిపోయే వారిలో 28 శాతం మంది దెబ్బలు తగలడం వల్ల చనిపోతున్నారు. వీరు ఇతరులతో తగాదాలు, రోడ్డు ప్రమాదాలు, తమను తాము గాయపరచుకోవడం వల్ల మరణిస్తున్నారు. 28% గాయపడి 21% తీసుకున్న ఆహారం డైజెస్ట్ కాక అనారోగ్యం వల్ల, 19% గుండెపోటు కారణంగా మిగిలిన వారు కేన్సర్లు, ఇతర ఇన్ఫెక్షన్ల కారణంగా మరణిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 4.6 కోట్ల



మంది మహిళలు అతి మద్యపానం వల్ల సమస్యలు ఎదుర్కొంటున్నారు. పురుషుల విషయానికి వస్తే ఈ సంఖ్య 23.7 కోట్లు. అతి మద్యపానం సమస్యలు అధిక ఆదాయ దేశాల్లో ఎక్కువగా ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా 230 కోట్ల మంది మద్యం తాగుతున్నట్లు అంచనా. 45 శాతం మంది 'స్పిరిట్స్' రూపంలో మద్యం తాగుతుండగా బీర్ 34 శాతం వినియోగంతో రెండో స్థానంలో ఉంది. వైన్ వాటా 12 శాతం. మరి భారత్‌లో..2005లో భారత్‌లో ఏడాదికి సగటున 2.4 లీటర్ల ఆల్కహాల్(ఒక బీరులో 33 గ్రాములు ఉంటుంది) తాగుతుండగా ఇది 2010కి 4.3 లీటర్లకు.. 2016కి 5.7 లీటర్లకు పెరిగింది. ఇది 2025కి 7.9 లీటర్లకు చేరుతుందని అంచనా. దేశంలో బీరు వినియోగం 8 శాతం మేర ఉండగా.. వైన్ 1 శాతం కంటే తక్కువగా ఉంది. 92 శాతం మంది 'స్పిరిట్స్' తాగుతున్నారు. దేశంలో మద్యం తాగే వారిని పరిశీలిస్తే తెలుగు రాష్ట్రాలే నంబర్ వన్. నగరాల్లో మద్యం తాగే వ్యక్తి సగటున ఏడాదికి 4.2 లీటర్లు. గ్రామీణ ప్రాంతాల్లో 11 లీటర్లు ఆల్కహాల్ తాగుతున్నారు. మద్యం వినియోగంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ నంబర్ వన్‌గా ఉంది. ఏపీలో మద్యం తాగే వ్యక్తి సగటున ఏడాదికి 34.5 లీటర్స్ ఆల్కహాల్ తాగుతున్నారు. నేటి పరిస్థితినే తీసుకుంటే 15 ఏళ్ల వయసులోనే చాలా మంది మగపిల్లలు మద్యపానం అలవాటు చేసుకుంటున్నారు. చుట్టూ ఉన్న వాతావరణవమే వారిని ఇలా పురికొల్పుతోంది... ఇంట్లో నాన్న, చుట్టుపక్కల వాళ్లు, చుట్టాలు ఇలా...చాలా చిన్న వయసులో మద్యపానం మొదలుపెట్టడం వల్ల 30-35 ఏళ్ల వయసులోనే చాలా మంది లివర్ సమస్యలకు గురవుతున్నారు.. చదువుసంధ్యలకు దూరమై అసాంఘిక శక్తులుగా ఎదుగుతున్నారు. తెలిసీతెలియని వయస్సులోనే పెళ్లిళ్లు చేసుకుని కుటుంబాల్ని వీధిన పడేస్తున్నారు. మద్యం కుటుంబాలపై ఆరని చిచ్చు రేపుతోంది.

**– అమూల్య కప్పగంతు**

## నవంబర్ 3 నుంచే ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ కొత్త వేళలు

- వచ్చే ఏడాది జనవరి నుంచి ప్రారంభమని గతంలో ప్రకటన
- తాజాగా అమలు తేదీని ముందుకు జరిపిన రైల్వేశాఖ
- విద్యుదీకరణ పనులు పూర్తికావడంతో నిర్ణయం

**రాజధాని వార్తలు, విజయవాడ :** విజయవాడ–లింగంపల్లి–విజయవాడ మధ్య తిరిగే ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ ట్కెంటేబుల్‌ను దక్షిణ మధ్య రైల్వేశాఖ ముందుకు జరిపింది. జనవరి నుంచి కొత్త ట్కెమింగ్స్ అమల్లోకి తెస్తామని గతంలో ప్రకటించిన రైల్వేశాఖ తాజాగా నవంబరు 3 నుంచే దీన్ని అమల్లోకి తెస్తున్నట్లు వెల్లడించింది.




పగిడిపల్లి–నల్లపాడు సెక్షన్ల మధ్య విద్యుదీకరణ పనులు పూర్తికావడంతో తాజా నిర్ణయం తీసుకున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌ఓ రాకేష్ తెలిపారు.

కొత్త ట్కెం టేబుల్ ప్రకారం12796 లింగంపల్లి – విజయవాడ రైలు గుంటూరుకు ఉదయం 9.20కే చేరుకుని 9.22కి బయలుదేరుతుంది. మంగళగిరికి 9.42కి చేరుకుని 9.43కి బయలుదేరుతుంది. విజయవాడకు ఉదయం 10.30కి చేరుతుంది. నంబరు 12795 విజయవాడ – లింగంపల్లి ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్‌కి రాత్రి 10.20కి చేరుకుని 10.25కి బయలుదేరుతుంది. బేగంపేటకు రాత్రి 10.34కి చేరుకుని 10.35కి బయలుదేరి లింగంపల్లికి రాత్రి 11.15కి చేరుకుంటుంది.

## ఆదరణ కూడిక



**రాజధాని వార్తలు, తుళ్ళూరు :** తుళ్ళూరు మండలం పెద్దపరిమి గ్రామంలో మాజీ ఎపిటిసి సభ్యుడు దావులూరు పోతురాజు వారి తల్లిగారైనా నాగరత్నం వారి జ్ఞాపకార్థం కూడిక కార్యక్రమంలో పాల్గొన్న తాడికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే డా॥ఉండవల్లి శ్రీదేవి, రాష్ట్ర వైద్య ఎగ్జిక్యూటివ్ నెంబర్ డా॥ కమ్మేల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## జూడోలో రాయపూడి విద్యార్థి సత్తా



**రాజధాని వార్తలు, రాయపూడి :** తొమ్మిదో తరగతి చదువుతున్న చైతన్యవర్ధన్ జూడో క్రీడలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించాడు. మహాత్మాగాంధీ 150వ జయంతి సందర్భంగా కృష్ణా జిల్లా నిడమానూరు జెడ్పి ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి జూడో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో రాయపూడి గ్రామానికి చెందిన 9వ తరగతి విద్యార్థి ఆల్లం చైతన్యవర్ధన్ అండర్–17 విభాగంలో జరిగిన జూడో పోటీలో సత్తా చాటాడు.

# ఎన్.అంబిక విజయగాథ

**పధ్నాలుగేళ్లకే పెళ్ళయింది... పద్దెనిమిదేళ్ళు రాకుండానే ఇద్దరు బిడ్డలకు తల్లయ్యారు... 'నేను ఇంకేం సాధించలేను' అని ఆమె నిరాశపడలేదు... పట్టుదలతో పోరాడి ఐపిఎస్ సాధించారు. నార్త్ ముంబయి డీసీపీగా బాధ్యతలు నిర్వహిస్తున్న 35 ఏళ్ల 'ముంబయి సివంగి' ఎన్.అంబిక విజయగాథ ఇది.**




"పోలీస్ పరేడ్‌కి హాజరు కావాలంటూ ఆ రోజు ఉదయాన్నే నా భర్త ఇంటి నుంచి బయలుదేరారు. ఆ కార్యక్రమం టీవీలో చూశాను. డీజీపీ, ఐజీ హాజరయ్యారు. వారికి పోలీసులు నమస్కరిస్తూ చేసిన గౌరవమర్యాదలు నాకు ఆశ్చర్యం కలిగించాయి. నా భర్త పోలీస్ కానిస్టేబుల్. ఆయన ఇంటికి రాగానే అడిగాను– "డీజీపీ, ఐజీ అంటే ఎవరు" అని. "వాళ్లు మా పోలీస్ డిపార్టుమెంట్‌లో మొదటి ర్యాంకు అధికారులు" అంటూ నా భర్త చెప్పారు. అప్పటి వరకూ ఇల్లు, పిల్లలే నా ప్రపంచం. 'అప్పుడే నేను కూడా ఆ స్థాయి అధికారిణి కావాలని నిర్ణయించుకున్నా. అయితే అది అంత సులువు కాదని నాకు తెలుసు" అంటూ తనలో స్ఫూర్తి నింపిన సందరాన్ని గుర్తు చేసుకున్నారు అంబిక.

**కళ్ళెదుట ఎన్నో అవరోధాలు :** తమిళనాడుకు చెందిన అంబికకు 14 ఏళ్ళ వయసులోనే పెళ్లయింది. మేజర్ అయ్యేసరికి ఇద్దరు అమ్మాయిలకు (ఐగాన్, నిహారిక) తల్లి అయ్యారు. ఇంటి పనులు, పిల్లల ఆలనా పాలనా.. ఇదే ఆమె జీవితం. అలాంటి పరిస్థితుల్లో పోలీస్ అధికారి కావాలని నిర్ణయం తీసుకున్నాక ఆలోచించుకుంటే ఆమెకు కళ్ళెదుట అనేక అవరోధాలు కనిపించాయి. హైస్కూల్ దాటకుండానే పెళ్ళితో ఆమె చదువుకు ఫుల్‌స్టాప్ పడింది. పుస్తకాలకు దూరమై చాలా రోజులయింది. తన కల నెరవేరుతుందో? లేదో? అనే సందేహంలో ఉన్న ఆమెకు భర్త అండగా నిలిచారు. ఆమెతో ప్రైవేటుగా టెన్త్ రాయించారు. ఆ తరువాత ఇంటర్, డిగ్రీ పూర్తిచేసి, సివిల్స్ రాసేందుకు అర్హత సంపాదించారు.

**నాలుగో ప్రయత్నంలో విజయం :** ఆమె చెన్నైలో పేయింగ్ గెస్ట్‌గా ఉంటూ సివిల్స్ కోచింగ్ తీసుకున్నారు. పుస్తకాలు, నోట్స్, వార్తాపత్రికలు, మేగజైన్స్... ఇవే ప్రపంచం. అయితే మొదటి మూడు ప్రయత్నాల్లోనూ ఆమె విఫలమయ్యారు. అంబిక భర్త "ఇక ఇంటికి వచ్చెయ్" అన్నారు. "ఈ ఒక్కసారి ప్రయత్నిస్తా" అని ఆమె చెప్పారు. మరింత శ్రమించారు. 2008లో ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. హైదరాబాద్ పోలీస్ అకాడమీలో శిక్షణ తీసుకున్నారు. అంబిక ప్రస్తుతం ముంబాయి నార్త్ డివిజన్ డీసీపీగా నియమితులయ్యారు. కొద్ది కాలంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆమె తెగువ, దూకుడు చూసి అందరూ ఆమెను 'ముంబాయి సివంగి' అని పిలవడం మొదలెట్టారు. విధి నిర్వహణకు, సేవా తత్పరతకు గుర్తింపుగా 'లోక్‌మత్ మహారాష్ట్రియన్ ఆఫ్ ది ఇయర్– 2019' పురస్కారాన్ని అందుకున్న అంబిక నేటి తరానికి ఆదర్శం.

## ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా సీనియర్ జర్నలిస్టు డీ .శ్రీనాథ్ రెడ్డి

**రాజధాని వార్తలు, హైదరాబాద్ :** సీనియర్ జర్నలిస్టు, కడప జిల్లాకు చెందిన దేవి రెడ్డి శ్రీనాథ్‌రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమిస్తూ ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. శ్రీనాథ్‌రెడ్డి సుదీర్ఘ కాలం 28 సంవత్సరాల పాటు ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో సీనియర్ జర్నలిస్టుగా పనిచేశారు. 2014 నుంచి సాక్షి పొలిటికల్ సెల్‌కు సలహాదారులుగా పని చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏపీయూడబ్ల్యూ జేలో వివిధ హోదాల్లో పని చేశారు. రాయలసీమ ఉద్యమంలో కీలకంగా పని చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, మరో నేత ఎంవీ మైసూరారెడ్డి, డీఎల్ రవీంద్రారెడ్డి, జేసీ దివాకర్‌రెడ్డితో కలిసి రాయలసీమ సమస్యలపై శ్రీనాథ్‌రెడ్డి ఉద్యమించారు. శ్రీనాథ్‌రెడ్డి సొంత ఊరు పులివెందుల మండలం కోరగుంటపల్లె గ్రామం.

రాజధాని వార్తలు దినపత్రికకు గుంటూరు, కృష్ణా జిల్లాల్లో మండల రిపోర్టర్లు కావలేను,సంప్రదించండి
ఫోన్ : 9440662699, 7680994755

## టీడీపీ, వైసీపీలది అదేబాట బీజేపీ నేతల ఆగ్రహం

- ప్రాజెక్టు వద్దకు కన్నా బృందం
- రేపు ఢిల్లీలో జలశక్తి మంత్రితో భేటీ

**రాజధాని వార్తలు, తాడేపల్లి గూడెం :** పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో తెలుగుదేశం, వైసీపీ క్విడ్ ప్రొ కో (నాకిది.. నీకిది) విధానాన్ని అనుసరించాయని బీజేపీ నేతలు ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ నేతృత్వంలో ఆ పార్టీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్, మాజీ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు, ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, మాధవ్, పార్టీ ప్రతినిధి విష్ణువర్ధన్‌రెడ్డి తదితరుల బృందం శుక్రవారం ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించింది. కాంక్రీటు పనులు, సహాయ పునరావాసంపై నేతలు ఆరా తీశారు. అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటి వరకు కాంక్రీటుపనులు 75 శాతం, ప్రాజెక్టు నిర్మాణం 67 శాతం పూర్తయినట్లు అధికారులు తెలిపారు. అనంతరం బీజేపీ నేతలు విలేకరులతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం రివర్స్ టెండరింగ్‌కు వెళ్లడాన్ని తప్పుబట్టారు. 'టీడీపీ హయాంలో ప్రాజెక్టు పనుల్లో, భూసేకరణ, పునరావాస కల్పనలోను అవినీతి చోటు చేసుకుందని వైసీపీ విమర్శలు చేసింది. ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడచినా ఇప్పటి వరకు రుజువు చేయలేదు. అవినీతిపై ఎటువంటి చార్జిషీటును ఫైల్ చేయలేదు. అటువంటప్పుడు రివర్స్ టెండరింగ్‌కు వెళ్లాల్సిన అవసరం ఏమిటి' అని కన్నా ప్రశ్నించారు.

ఆదివారం (13న) కేంద్ర జలశక్తి మంత్రి షెకావత్‌ను తామంతా కలిసి ప్రాజెక్టు పరిస్థితిపై నివేదిక ఇస్తామని చెప్పారు. కేంద్ర మంత్రి ఇచ్చిన స్పష్టత మేరకే రాష్ట్రప్రభుత్వం ముందుకు వెళుంది' అని స్పష్టం చేశారు. పట్టిసీమ ప్రాజెక్టులో వందల కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని విమర్శలు వెల్లువెత్తాయని.. అప్పట్లో మేఘా ఇన్‌ఫ్రా సంస్థకు పట్టిసీమ బాధ్యతలను టీడీపీ ప్రభుత్వం అప్పగించిందని.. నాడు పట్టిసీమను వ్యతిరేకించిన వైసీపీ అదే మేఘాకు పోలవరం బాధ్యతలను ఎలా అప్పగిస్తుందని విష్ణువర్ధన్‌రెడ్డి ప్రశ్నించారు. వీటన్నిటినీ గమనిస్తుంటే రెండు పార్టీలూ క్విడ్ ప్రొ కో విధానాన్ని అనుసరించినట్లు అర్థమవుతోందన్నారు. ప్రాజెక్టును వేగవంతంగా పూర్తిచేయాలన్నదే బీజేపీ లక్ష్యమని.. వంద శాతం కేంద్ర నిధులతో ప్రాజెక్టును నిర్మించేందుకు మోదీ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని సత్యకుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. గిరిజనులు పోడు వ్యవసాయాన్ని నష్టపోకుండా భూమికి భూమి పరిహారంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఎంపీ మాధవి వివాహానికి సీఎంకు ఆహ్వానం



**రాజధాని వార్తలు, తాడేపల్లి :** అరకు ఎంపీ గొడ్డేటి మాధవి తన వివాహానికి రావాల్సిందిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆహ్వానించారు. తనకు కాబోయే భర్త శివప్రసాద్‌తో కలిసి ఆమె తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో నిన్న (శుక్రవారం) ముఖ్యమంత్రిని కలిశారు. ఈ నెల 17వ తేదీన జరిగే తమ పెళ్లికి రావాలంటూ సీఎం జగన్‌కు వివాహ ఆహ్వాన పత్రికను అందచేశారు. కాగా గొలుగొండ మండలం కృష్ణాదేవిపేటకు చెందిన కుసిరెడ్డి శివప్రసాద్‌తో ఎంపీ మాధవి వివాహం జరగనుంది. మాధవి స్వగ్రామం శరభన్నపాలెంలో ఈ వివాహ వేడుక జరగనుంది. రిసెప్షన్‌ను ఈ నెల 22న రుషికొండలోని సాయిప్రియ బీచ్ రిసార్ట్స్‌లో ఏర్పాటు చేశారు.

## అక్రమాలకు చెక్, వివక్షకు ఫుల్‌స్టాప్

**రాజధాని వార్తలు, అమరావతి :** చంద్రబాబు నాయుడు పాలనలో జరిగిన నిధుల స్వాహాయణం ఒక్కొక్కటీ వెలుగులోకి వస్తోంది. ఏకంగా ముఖ్యమంత్రి సహాయ నిధినే స్వాహా చేశారు. ప్రాణం పోయాల్సిన వారే కమీషన్ల పేరుతో ఆ నిధుల్ని దర్జాగా పచ్చ జేబుల్లో వేసుకున్నారు. ఆస్పత్రిలో చికిత్స కోసం పేదలు పెట్టుకున్న విజ్ఞాపనలను టీడీపీ సర్కార్ పట్టించుకోలేదు. 22 వేలకుపైగా ఫైళ్లను మూలన పడేసింది. అంతేకాకుండా సీఎం సహాయ నిధి నుంచి ఇచ్చిన 8700 చెక్కులు బౌన్స్ అయ్యాయి.

పేదలకే కాకుండా వైద్యం చేసిన ఆసుపత్రులకు 2017 నుంచి వందల కోట్ల బిల్లులు బకాయిలు పెట్టింది. అయితే తమకు కావాల్సిన ఆసుపత్రులకు మాత్రం అడ్డగోలుగా చెల్లింపులు చేసింది. ఎల్వోసీలు, రియంబర్స్‌మెంట్ మంజూరులోనూ 80 శాతం సహాయ నిధిని కేవలం కొద్దిమంది పచ్చ ఎమ్మెల్యేలు, వారి అనుకూల ఆస్పత్రులు దోచుకున్నాయి. ఈ అవినీతిని దందా ముఖ్యమంత్రి కార్యాలయం కేంద్రంగానే సాగింది. ముఖ్యమంత్రి సహాయ నిధి పేరుతో వివిధ సంస్థలు, ప్రజల నుండి సేకరించిన విరాళాలు ఏమయ్యాయో దేవునికే ఎరుక.

**అక్రమాలకు చెక్, వివక్షకు ఫుల్‌స్టాప్**

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక ముఖ్యమంత్రి సహాయనిధిపై ప్రత్యేక దృష్టి



పెట్టారు. అక్రమాలకు ఒక్కొక్కటిగా తెరదించుతున్నారు. సమర్థులైన నిజాయితీపరులైన అధికారులు, సిబ్బంది పర్యవేక్షణలో ప్రతి పైసా పేదవారికి చెందాలన్న ముఖ్యమంత్రి ఆదేశాలు పక్కాగా అమలు అవుతున్నాయి. గతంలో జరిగిన అక్రమాలను అరికట్టడానికి పాత బ్యాంక్ అకౌంట్ మూసివేసి, కొత్త అకౌంట్‌ని ప్రారంభించారు. బ్రోకర్ల వ్యవస్థను అరికట్టడానికి నేరుగా రోగుల బంధువులకే ఎల్వోసీలను ఇస్తున్నారు. రోగులు ఇబ్బంది పడకుండా, ఏ రోజు ఎల్వోసీలను అదే రోజు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. కొత్త ప్రభుత్వం వచ్చాక దాదాపు 2421 ఎల్వోసీలను, 2749 మెడికల్ రీయంబర్సుమెంట్లు, 21 ఫైనాన్షియల్ అసిస్టెన్స్ కలుపుకొని మొత్తం 5,191 దరఖాస్తులను పరిశీలించారు. దాదాపు 52 కోట్లు మంజూరు చేయడం విశేషం.

# రూ.46,675 కోట్లతో వాటర్ గ్రిడ్

**రాజధాని వార్తలు, అమరావతి :** రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా మండు వేసవిలో సైతం తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా రూ.46,675 కోట్లతో భారీ వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. 2022 నాటికి ప్రతి ఇంటికీ కుళాయిల ద్వారానే మంచినీరు సరఫరా చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుపై శుక్రవారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. మంత్రులు పెద్దిరెడ్డి, బుగ్గన, బొత్స, అనిల్‌కుమార్, పలు శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పెరిగే జనాభాను అంచనా వేసి, 30 ఏళ్ల పాటు వినియోగించుకునేలా వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ డిజైన్‌ను అధికారులు రూపొందించారు. గ్రామీణ ప్రాంతాల్లోని 46,982 నివాసిత ప్రాంతాలతోపాటు రాష్ట్రంలోని 110 పట్టణ, నగర పాలక ప్రాంతాలకు వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టు ద్వారా తాగునీరు సరఫరా చేస్తారు. రెండు దశల్లో ఈ ప్రాజెక్ట్‌ను అమలు చేయాలని,



మొదటి దశలో రూ.37,475 కోట్లు, రెండో దశలో రూ.9,200 కోట్లు ఖర్చు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ ప్రాజెక్టు అమలుకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్(ఏడీబీ) నుంచి రూ.2,500 కోట్ల రుణం తీసుకోవాలని నిర్ణయించారు.

**భూగర్భ జలాల వినియోగం నిలిపివేత!**

వాటర్ గ్రిడ్ పథకంలో.. సాగునీటి ప్రాజెక్టుల నుంచి పైప్‌లైన్ల ద్వారా నీటిని శుద్ధి కేంద్రాలకు తరలిస్తారు. అక్కడి నుంచి కుళాయిల ద్వారా ఇళ్లకు సరఫరా చేస్తారు. తాగునీటి కోసం భూగర్భ జలాలపై ఆధారపడే పరిస్థితి ఇకలేదని ప్రభుత్వం నిర్ణయానికొచ్చింది. గిరిజన ప్రాంతాల్లో నదులు, నీటి వనరులు, రిజర్వాయర్ల నుంచి తాగునీరు సరఫరా చేస్తారు. వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టు అమలుకు అవసరమైన నిధుల కోసం జలజీవన్ మిషన్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కూడా వినియోగించుకోవాలని సమీక్షా సమావేశంలో నిర్ణయించారు. ప్రాంతాల వారీగా ఎంత నీరు అవసరం? జలాశయాలు, నదులు, ఇతర వనరుల్లో ఉన్న నీటి లభ్యత ఎంత? అనేదానిపై సమగ్ర సమాచారం సేకరించాలని మంత్రులు ఆదేశించారు. తాగునీరు, వ్యవసాయం, పరిశ్రమలకు నీటి సరఫరాలో సమతుల్యత దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## రాష్ట్ర ప్రయోజనాల కోసమే మోదీతో యుద్ధం..

**రాజధాని వార్తలు, అమరావతి :** ప్రధాని నరేంద్రమోదీతో తనకు వ్యక్తిగతంగా ఎటువంటి విరోధం లేదని ఏపీ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అప్పట్లో రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మాత్రమే ఆయనతో పోరాడాల్సి వచ్చిందని గుర్తు చేశారు. విశాఖపట్టణంలో పర్యటిస్తున్న చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తాము తొలి నుంచీ రాష్ట్ర అభివ ృద్ధికే ప్రాధాన్యమిచ్చామన్న చంద్రబాబు.. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు.

వైసీపీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే రాజధాని అమరావతిని ముంచేశారని, ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేశారని ఆరోపించారు. ప్రభుత్వ అసమర్థత వల్ల గత ఐదేళ్లలో రాని విద్యుత్ కోతలు ఇప్పుడు వచ్చాయని విమర్శించారు. శ్మశానాలను కూడా వైసీపీ రంగులతో నింపేస్తున్న నాయకులు వారి ముఖాలకు కూడా ఆ రంగు వేసుకుంటే బావుంటుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు టీడీపీ తన వంతు పాత్ర పోషిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు.

రాజధాని వార్తలు దినపత్రికలో
పనిచేయుటకు సబ్ ఎడిటర్లు, రాష్ట్రవ్యాప్తంగా ఎడ్వటైజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్, రిపోర్టర్‌లు కావలెను
అనుభవాన్ని బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.
76809 94755
rajadhanivartalu1@gmail.com

'రాజధాని వార్తలు' పేపర్‌లో ప్రకటనల కొరకు
సంప్రదించండి
94406 62699
76809 94755
rajadhanivartalu1@gmail.com

## ఎస్.హెచ్.జి లు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలి

**– మంత్రి బొత్సా సత్యనారాయణ**

**రాజధాని వార్తలు,** మహిళా సాధికారతను పెంపొందించడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా స్వయం సహాయక సంఘాలకు తగిన ప్రోత్సాహాన్ని అందిస్తున్నదని, మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ అన్నారు.



స్వరాజ్య మైదానంలో నిర్వహిస్తున్న సరస్ ఎగ్జిబిషన్‌ను మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ శుక్రవారం సందర్శించారు. మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్సును సందర్శించి స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడి ఉత్పత్తుల గురించి అడిగి తెలుసుకున్నారు. స్వతహాగా మేలైన ఉత్పత్తులు తయారుచేయాలని ఇందుకు అవసరమైన పూర్తి శిక్షణ ప్రభుత్వం తరపున సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి తెలపారు. మన రాష్ట్రంలో స్వయం సహాయక గ్రూపులు తయారుచేసిన ఉత్పత్తులను ఇతర రాష్ట్రాలలో నిర్వహించే ఎగ్జిబిషన్లలో అమ్మకాలు నిర్వహించేలా అవకాశం కల్పించి మరింత ఆర్థిక పరిపుష్టి సాధించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మన రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. మెప్మా మహిళా సంఘాలు ఏర్పాటుచేసిన స్టాల్సు బాగున్నాయని అందుకు తన సంతోషాన్ని వ్యక్తంచేశారు. ఇంకా మహిళా సంఘాల ఉత్పత్తులను మెరుగుపరచడానికి ఒక విధానాన్ని తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. శ్రీకాళహస్తి నుండి వచ్చిన స్వయం సహాయక సంఘంవారి స్టాలును సందర్శించి వారి గ్రూపులో 300 మంది సభ్యులు పనిచేస్తున్నారని మంచి ఉత్పత్తులు చేస్తున్నామని తెలుపగా త్వరలో శ్రీకాళహస్తిలో ఉన్న స్వయం సహాయక సంఘాన్ని ఆకస్మిక తనిఖీ చేస్తానని చెప్పారు. స్టాల్సు ఉచితంగా కేటాయించారని వ్యాపారాలు కూడా బాగానే ఉన్నాయని కొందరు స్వయం సహాయక సంఘాల మహిళలు మంత్రికి వివరించారు.

సరస్ ఎగ్జిబిషన్ కోఆర్డినేటర్ ఎన్.ఎస్.ఆర్.మూర్తి మాట్లాడుతూ మొత్తం 344 స్వయం సహాయక సంఘాల గ్రూపులు దీనిలో భాగస్వాములయ్యారని ఇప్పటి వరకు మొత్తం 3 కోట్ల 2 లక్షల 53 వేల రూపాయల వ్యాపారం జరిగిందన్నారు. మెప్మా అడిషనల్ పి.డి. శివపార్వతి మాట్లాడుతూ మెప్మా ద్వారా 30 స్టాల్సు ఏర్పాటుచేశామని వీటి ద్వారా 18 లక్షల అమ్మకాలు జరిగాయన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి శ్రీనివాస్ మెప్మా అధికారి ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో 50% బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు

- అమలు కోసం రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక కార్పొరేషన్
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్
- ఇందులో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు
- కార్పొరేషన్‌కు అనుబంధంగా జిల్లా స్థాయిలో విభాగాలు
- జిల్లా ఇన్‌చార్జి మంత్రి నేతృత్వం, ఎక్స్ అఫిషియోగా కలెక్టర్
- వెబ్ పోర్టల్ ద్వారా నియామకాలు.. ఆన్‌లైన్ ద్వారా జీతాల చెల్లింపు

**రాజధాని వార్తలు, అమరావతి :** మరో కీలక హామీ అమలు దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో 50 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఇచ్చేందుకు వీలుగా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇందులో మొత్తంగా 50 శాతం మహిళలకు రిజర్వేషన్ ఉండాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలు, విభాగాల్లో దాదాపు లక్ష మందికి పైగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పని చేస్తున్నారు. ఇప్పటి వరకు వీరు ఆయా ఏజెన్సీల ద్వారా నియామకం అవుతున్నారు. ఈ నియామకాల్లో అందరికీ అవకాశాలు దక్కడం లేదు. మరోవైపు పనికి తగినట్టుగా జీతం పూర్తి స్థాయిలో లభించకపోవడం, సకాలంలో జీతాలు రాకపోవడం లాంటి సమస్యలను అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు



ఎదుర్కొంటున్నారు. ఏజెన్సీలు నచ్చిన రీతిలో నియామకాలను చేపడుతున్నాయి. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారంగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో 50 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఇస్తామని ఎన్నికలకు ముందు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ అమలు కోసం కార్పొరేషన్ ఏర్పాటవుతోంది. ఈ అంశాలపై సీఎం బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సాధారణ పరిపాలనాశాఖ (జీఏడీ) ఆధ్వర్యంలో ఈ కార్పొరేషన్ పని చేస్తుంది. దీనికి అనుబంధంగా జిల్లాల స్థాయిలో విభాగాలుంటాయి. జిల్లా ఇన్‌చార్జి మంత్రులు ఈ విభాగాలకు నేతృత్వం వహిస్తారు. జిల్లా కలెక్టర్లు కార్పొరేషన్‌కు ఎక్స్ అఫిషియోలుగా వ్యవహరిస్తారు

**ముఖ్యాంశాలు, ఉపయోగాలు**

- రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రభుత్వ విభాగాలు తమకు కావాల్సిన సర్వీసులను కొత్తగా ఏర్పాటవుతున్న ఈ కార్పొరేషన్‌కు, దీని కింద జిల్లాల్లో ఉన్న విభాగాలకు నివేదిస్తాయి.
- ఒక వెబ్ పోర్టల్ ద్వారా అవుట్ సోర్సింగ్ నియామకాలను చేపడతారు.
- అక్టోబరు 16న జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం తెలపనున్నారు.
- డిసెంబర్ 1 నుంచి కార్పొరేషన్ పని చేసేలా చర్యలు తీసుకుంటున్నారు.
- ఎలాంటి దళారీలు లేదా ఏజెన్సీలు లేకుండా నేరుగా ఈ కార్పొరేషన్ ద్వారా అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలను పొందే అవకాశం ఏర్పడుతుంది.
- మహిళలకు, సమాజంలో అట్టడుగు వర్గాలకూ సముచిత ప్రాధాన్యం దక్కుతుంది.
- ప్రభుత్వంలోని వివిధ శాఖలు, విభాగాల్లో అవుట్ సోర్సింగ్ కింద పని చేస్తున్న వారికి ఒకే పనికి ఒకే రకమైన జీతం లభిస్తుంది.
- ఎలాంటి ఆలస్యం జరక్కుండా, ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఆన్‌లైన్ ద్వారా ఈ ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తారు.

# 2020 హజ్ యాత్రకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు

- చివరి తేదీ నవంబర్ 10, దరఖాస్తు ఫీజు కేవలం రూ.300
- తొలి ఆన్‌లైన్ దరఖాస్తు డిప్యూటీ సీఎం సమక్షంలో భర్తీ
- ఉపముఖ్యమంత్రి షేక్ అంజాత్ బాషా



**రాజధాని వార్తలు, విజయవాడ :** మానిఫెస్టోలో ప్రకటించిన విధంగా రూ.3 లక్షల లోపు ఆదాయం ఉన్నవారికి రూ.60వేలు, ఆపై ఆదాయం ఉన్నవారికి రూ.30 వేలు హజ్ యాత్ర సందర్భంగా ఆర్థిక సహాయం కోసం క్యాబినేట్ ఆమోదించడానికి ప్రతిపాదించా మని మైనార్టీ సంక్షేమ శాఖ, ఉపముఖ్యమంత్రి షేక్ అంజాత్ బాషా బేపరీ తెలిపారు. హజ్ యాత్ర కోసం విజయవాడ ఎయిర్ పోర్ట్ నుంచే వెళ్లేలా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. విజయవాడ గాంధీనగర్‌లోని ప్రవేటు సమావేశ మందిరంలో "2020 హజ్ - ఆన్‌లైన్ అప్లికేషన్" విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి షేక్ అంజాత్ బాషా బేపరీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంకల్పం వల్లే ముస్లింల కల నెరవేరిందన్నారు. ముస్లిం మైనారిటీలకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి చొరవతో 2020 హజ్ యాత్ర విజయవాడ ఎయిర్‌పోర్ట్ నుంచి సాధ్యమౌతొందని తెలిపారు. హజ్ యాత్రికులు పూర్తి స్థాయిలో శిక్షణ పొందితే చాలావరకు సమస్యల్ని అధిగమించవచ్చని డిప్యూటీ సి.ఎం. అభిప్రాయపడ్డారు. సేవా దృక్పథంతో హజ్ యాత్ర వలంటీర్లు ఎంతో భాద్యతతో వ్యవహరించాలన్నారు. అక్కడి యాత్రికులతో నిరంతరం సంప్రదించాలన్నారు. తద్వారా వారిలో నిబ్బరాన్ని పెంచ గలుగుతామన్నారు. కనీసం రోజులో ఒక్కసారి అయినా వారితో మాట్లాడి, యోగ క్షేమాలు తెలుసుకోండని డిప్యూటీ సిఎం తెలిపారు. మన బాగోగులు చూడడానికి ఒకరు ఉన్నారనే భరోసా ఇవ్వవలసిన భాద్యత వలంటీర్లుపై ఉందన్నారు. ముస్లింలు ముఖ్యంగా నమాజ్ చేసుకుంటారని, అందుకు ఆనుగుణమైనా అక్కడి మార్గదర్శకాలు తెలపాలన్నారు. 2020 హజ్ యాత్ర దరఖాస్తు అక్టోబర్ 10 నుంచి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు గడువు నవంబర్ 10తో ముగుస్తుందని డిప్యూటీ సిఎం తెలిపారు. గత అనుభవాల్ని దృష్టిలో పెట్టుకొని ఆన్లైన్ దరఖాస్తుల ప్రక్రియ సులువుగా కొనసాగడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రం నుండి పెద్ద ఎత్తున హజ్ యాత్రకు వెళుతున్నారని, ఐతే లక్ష్యంకు అనుగుణంగా దరఖాస్తులు రావడం లేదన్నారు. ఎక్కువ మంది దరఖాస్తు చేసుకుంటేనే అనుగుణంగా కోటా పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు. సమావేశంలో భాగంగా ఏవిధంగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలో పవర్ పాయింట్ ద్వారా వివరించారు. http://www.hajcommittee.gov.inలో న్యూ యూజార్‌గా లాగిన్ అవ్వాల్సి ఉంటుందన్నారు. ఏవిధమైన పత్రాలు, ధ్రువీకరణ పత్రాలు, బ్యాంక్, ఆధార్, చిరునామా, ఫోటోలు, ఏ కేటగిరిలో యాత్ర లో పాల్గొననున్నారో, పూర్తి వివరాలు తెలపాల్సి ఉందన్నారు. హజ్ యాత్రకు వెళ్ళే రెండు ఏళ్ళు లోపు వారిని చిన్నారులుగా పరిగణిస్తారని (infan) అంటే 9-9-2020 చివరి తేదీగా పరిగణలోకి తీసుకుని, ఈ తేదీ లోపు వయస్సు రెండేళ్ళు ఉండాలి. ఎన్ ఆర్ ఐలు తమ పాస్ పోర్ట్ నిర్దేశించిన తేదీ లోగా దాఖలు చేయాలన్నారు. 70 ఏళ్ళు పైబడిన వారు రిజర్వ్ క్యాటగిరి కిందకి వస్తారని, ఆ కేటగిరి వారు జూన్ 1వ తేదీ 1950 కంటే ముందు పుట్టిన వారై వుండాలన్నారు. మే 31, 2020కు 70 ఏళ్ళు నిండిన వాళ్ళు అర్హులుగా పరిగణనలోకి తీసుకుంటామన్నారు. డ్రా తో సంబంధం లేకుండా నేరుగా హజ్ యాత్రకు వెళ్ళవచ్చన్నారు. హజ్ కమిటీ ద్వారా కేవలం ఒక సారి మాత్రమే హజ్ చేయడానికి అవకాశం వుందన్నారు. దరఖాస్తు చేసుకునే వారి పాస్ పోర్ట్ వ్యాలిడిటీ 20 జనవరి 2021 వరకు ఉండాలని తెలిపారు. హజ్ యాత్ర సందర్భంగా ఆదేశంలో హజ్ యాత్రికుల ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. హజ్ యాత్రికుల కోసం భారత ప్రభుత్వం సరళీకరణ విధానంలో పాస్ పోర్ట్ జారీ చేస్తున్నారన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ స్థాయిలోను ప్రధాన పోస్ట్ ఆఫీసు ల ద్వారా హజ్ యాత్రికుల పాస్ పోర్ట్ జారీకి చర్యలు చేపట్టారన్నారు. సమావేశంలో మైనార్టీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మహమ్మద్ ఇలియాస్ రిజ్వీ, వక్ఫ్ సర్వే స్పెషల్ కమిషనర్ యూసఫ్ షరీఫ్, ప్రాంతీయ పాస్ పోర్ట్ అధికారి శ్రీనివాసరావు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎండి రియాజ్ సుల్తానా రాష్ట్రంలోని 13 జిల్లాల్లో వున్న హజ్ సొసైటీల ప్రతినిధులు, 2018, 2019లో హజ్ వాలెంటీర్లు పాల్గొన్నారు.

## 2022 నాటికి బీబీనగర్ ఎయిమ్స్ పూర్తి

**కేంద్ర ఆరోగ్య సహాయ మంత్రి అశ్వినికుమార్ చౌబే**



**రాజధాని వార్తలు, యాదాద్రి భువనగిరి :** 2022 నాటికి బీబీనగర్ ఎయిమ్స్‌ను అన్ని హంగులతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అశ్వినికుమార్ చౌబే అన్నారు. ఇటీవల బీబీనగర్ ఎయిమ్స్‌ను మంత్రి సందర్శించి ఎయిమ్స్ అధికారులు, కలెక్టర్ అనితా రామచంద్రన్‌తో సమావేశమయ్యారు. ఎయిమ్స్ ఏర్పాటు ప్రస్తుత మౌలిక సదుపాయాలపై సమీక్షించారు. ఎయిమ్స్‌లో డిసెంబర్ 25 మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయ్ పుట్టినరోజు కానుకగా అవుట్ పేషెంట్ విభాగాన్ని ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. ఎయిమ్స్ ఇన్‌ఛార్జ్ డైరెక్టర్ సన్మాన్ సింగ్ ఇతర అధికారులు ఎయిమ్స్ ప్రాజెక్టు ప్రాతిపాదనలు, అంచనా వ్యయాలు, సివిల్ పనుల ఖర్చు తదితర అంశాలపై కేంద్ర మంత్రిని పవర్‌పాయింట్ ప్రాజెక్టు ద్వారా వివరించారు. రూ.1028 కోట్లతో 750 పడుకలతో ఎయిమ్స్ అమోదం పొందినందున వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఎయిమ్స్ ప్రాజెక్ట్‌కు నీటి లభ్యతను మూసీ నీటి కాలుష్యంపై మంత్రి ఆరా తీశారు. ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి జిల్లాకు ప్రధానమంత్రి దయాలసిసీస్ పథకాన్ని అమలు చేస్తున్నందున వెంటనే ప్రాతిపాదనలు పంపాలని, నూతన జిల్లాకు కేంద్ర నిధులతో ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. ఎయిమ్స్‌లో వృథా నీటి మళ్లింపు వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ఏర్పాటు, సోలార్ ఏర్పాటుపై అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఎయిమ్స్ ప్రాజెక్టుకు సంబంధించి 200 ఎకరాల విస్తీర్ణానికి భూ సేకరణకు చెల్లించిన ఖర్చు వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. మాత శిశు మరణాలు, వైద్య, ఆరోగ్య సౌకర్యాలపై జిల్లా వైద్య ఆరోగ్య అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. భువనగిరికి మాత శిశు ఆసుపత్రిని కేంద్రం మంజూరు చేసినందున త్వరతిగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. జిల్లా కలెక్టర్ అనితా రామచంద్రన్ మాట్లాడుతూ నియామకాలు లేనందున మాతా శిశు ఆసుపత్రిని ఏరియా ఆసుపత్రిలోనే ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని, ఈ ఆసుపత్రి నిర్మాణానికి 5 ఎకరాల స్థలం సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రికి వివరించారు. 750 పడకలతో మంజూరైన ఎయిమ్స్ 1000 పడకలకు పెంచాలని కలెక్టర్ కేంద్ర మంత్రిని కోరారు. ప్రధాన మంత్రి పరిధిలో ఉన్నందున తప్పక పరిశీలిస్తామని, త్వరలో శుభవార్త చెబుతామని కలెక్టర్‌కు హామీ ఇచ్చారు. జిల్లాలో ఫ్లోరైడ్ తీవ్రత వల్ల కీళ్ళకు సంబంధించిన వ్యాధులకు ప్రజలు గురవుతున్నందుకు రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటింకీ తాగునీరు అందిస్తున్నామని మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో స్థానిక ఎంఎల్ఎ పైళ్ళ శేఖర్‌రెడ్డి, సర్పంచ్ భాగ్యలక్ష్మీ, ఎయిమ్స్ సలహాదారులు వేణుగోపాలచారి, నిమ్స్ డైరెక్టర్ మహేశ్వర్, భువనపాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హంపికి మూడో ర్యాంకు



**రాజధాని వార్తలు, ఢిల్లీ :** భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి తాజాగా ఫిడే విడుదల చేసిన మహిళల ర్యాంకింగ్స్‌లో మూడో స్థానానికి ఎగబాకింది. హంపి ఇటీవల ఫిడే మహిళల గ్రాండ్ ప్రి టోర్నీ గెలిచింది. ఆమె ఖాతాలో 2,577 ఎలో పాయింట్లు ఉన్నాయి. చైనాకు చెందిన హుయిఫాన్, వెన్‌జున్ తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. ఆనంద్ 9వ స్థానంలో నిలిచాడు. మాగ్నస్ కార్ల్‌సన్ (నార్వే) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

## పిల్లల్లో ఒత్తిడి తగ్గాలంటే క్రీడలు ఆడాలి : అవంతి



**రాజధాని వార్తలు, విశాఖ :** స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో ఏపీ స్టేట్ టేబుల్ టెన్నిస్ ఓపెన్ టోర్నమెంట్‌ని మంత్రి అవంతి శ్రీనివాస్, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ప్రారంభించారు. చిన్న పిల్లలకు ఒత్తిడి తగ్గించాలంటే క్రీడలు ఆడాలని మంత్రి సూచించారు. క్రీడలకు చాలా ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. విశాఖ జిల్లాలో అతి పెద్ద స్పోర్ట్స్ కాంప్లెక్స్ కూడా త్వరలోనే నిర్మిస్తామని వెల్లడించారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జపాన్ సహకారంతో ఈ టోర్నమెంట్ జరగడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు.




## కొత్త ఏడాదిలో రాజధానిపై స్పష్టత!

- నిపుణుల కమిటీ నివేదిక సమర్పణకే 6 వారాలు
- దాని పరిశీలనకు ప్రభుత్వానికి ఇంకొంత సమయం



**రాజధాని వార్తలు, అమరావతి :** రాజధాని అమరావతిపై రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం స్పష్టంగా తెలిసేందుకు కనీసం మరో 2, 3 నెలలన్నా పట్టేలాఉంది. సాధ్యమైనంత త్వరగా సీఎం జగన్ అమరావతి భవితవ్యాన్ని తేల్చే నిర్ణయాన్ని వెలువరించి, ఆ అంశంపై కొన్ని నెలలుగా నెలకొన్న గందరగోళానికి తెర దించుతారని ఆశిస్తున్న వారికి ఇప్పట్లో నిరాశ తప్పేలా లేదు! రాజధానిలోని ప్రాజెక్టులతో సహా రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులకు సంబంధించి గత ప్రభుత్వ హయాంలో రూపొందించిన అంచనాలు, టెండర్ల ఖరారులో అనుసరించిన విధివిధానాలు, పురోగతి తదితర అంశాలపై నిశిత పరిశీలనకు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని రోజుల క్రితం సాంకేతిక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సభ్యులు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి, అక్కడి ప్రాజెక్టులను పరిశీలించి సమగ్ర నివేదికలను సమర్పించేందుకు ప్రభుత్వం 6 వారాల గడువు ఇచ్చింది.

ఈ కమిటీ ఏర్పాటుకు సంబం?ధించిన ఉత్తర్వులు వెలువడిన సుమారు 15 రోజుల తర్వాత దాని విధులు, బాధ్యతలను నిర్వచిస్తూ ప్రభుత్వం బుధవారం జీవో జారీ చేసింది. అవసరమైన కార్యాలయం, సిబ్బందిని సమకూర్చుకుని, రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి, తన బాధ్యత పూర్తి చేయాల్సి ఉంది. అనంతరం ఆ నివేదికలను ప్రభుత్వం పరిశీలిస్తుంది. అంటే.. రాజధానిపై ఈ ఏడాది స్పష్టతవచ్చే అవకాశం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## 15న నెల్లూరులో 'రైతు భరోసా' పథకం ప్రారంభం

**రాజధాని వార్తలు, నెల్లూరు :** రాష్ట్ర వ్యాప్తంగా రైతుల సంక్షేమం కోసం ఈ నెల 15న నెల్లూరు జిల్లాలో 'రైతు భరోసా' పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించనున్నారని తిరుపతి ఎంపీ బల్లి దుర్గాప్రసాద్, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.




అర్హులైన రైతులందరూ రైతు భరోసా పథకం ద్వారా లబ్ధి పొందేందుకు ఆధార్ లింక్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. సీఎం వైఎస్ జగన్ తొలిసారిగా జిల్లాలో పర్యటించనున్నారని వెల్లడించారు. రైతులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే తెలుగు గంగ అధికారులతో చర్చించి.. తెలుగు గంగ పరివాహక ప్రాంత రైతుల పంట పొలాలకు సాగునీరు అందిస్తామని వెల్లడించారు.

## మహిళా న్యాయవాది మృతి



**రాజధాని వార్తలు, మంగళగిరి :** మంగళగిరి కి చెందిన మహిళా న్యాయవాది కుమారి చిలకా పద్మావతి (28) ఈనెల 10 వ తేదీ న మరణించారు. మంగళగిరి కి చెందిన వివిధ రంగాల ప్రముఖులు సంతాపాన్ని ప్రకటించారు.

## భారీ స్ప్రెస్ పెయింట్‌తో గిన్నిస్ వరల్డ్ రికార్డ్

**రాజధాని వార్తలు, అమరావతి :** ఇటీవల అమరావతి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో మొదటి సంవత్సరం ఈసీఈ ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థిని తాతినేని శ్రేయ భారీ స్పైస్ పెయింట్‌తో గిన్నిస్ వరల్డ్ రికార్డు కొరకు నమోదు చేశారు. 4.15 గంటల వ్యవధిలో 589 చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ పెయింటింగ్‌ను చిత్రీకరించి సరికొత్త రికార్డును నమోదు చేసింది. పసుపు, కుంకుమ వంటి సుగంధ ద్రవ్యాలను ముడి సరుకుగా తీసుకుని పెయింట్‌కు ప్రాణం పోసింది. ఉదయం 11.30 గంటలకు ప్రారంభమైన పెయింట్ చిత్రీకరణ ప్రక్రియ సాయంత్రం 3.45 గంటలకు పూర్తయ్యింది. కొండ మీద నిలబడి సూర్యోదయాన్ని ఆస్వాదిస్తోన్న చిన్నారి బాలిక సుందర దృశ్యాన్ని శ్రేయ తన పెయింటింగ్‌లో పొందుపరిచింది. పెయిటింగ్ వేయడం పూర్తయ్యాక జ్యూరీలుగా వ్యవహరించిన ఆర్కిటెక్ట్ టీ రామకృష్ణ సర్వేయర్ స్టేట్‌మెంట్స్ నమోదు చేశారు. విజయవాడ ఫుడ్ టెస్టింగ్ లేబొరేటరీ నుంచి వచ్చిన అధికారి కె. మనోహర్ పెయింటింగ్‌కు వాడిన సుగంధ ద్రవ్యాలు సరైనవో లేదో పరిశీలించారు. పోలీసు అధికారులు పీవీఆర్‌కే ప్రసాద్, రవి, చార్టెర్ట్ అకౌంటెండెంట్ కృష్ణారెడ్డి, న్యాయవాది రామిరెడ్డిలు న్యాయనిర్ణేతలుగా తమకు నిర్దేశించిన పరిశీలనలు జరిపి ప్రతాలపై తమ అభిప్రాయాలను నమోదు చేశారు.

అనంతరం యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ నారాయణరావు, రిజిస్ట్రార్ డాక్టర్ డి. గుణశేఖరన్‌లు విద్యార్థిని శ్రేయను అభినందించారు.



శ్రేయకు అభినందనలు...

## సినీ ఫక్కీలో దొంగతనం

**శ్రీకాళహస్తి :** శ్రీకాళహస్తిలో సినీ ఫక్కీలో ఓ బంగారు దుకాణంలో దొంగతనం జరిగింది. నగలు చూపించమని యజమానిని మాటల్లో పెట్టిన ఓ దొంగ చివరికి మస్కా కొట్టాడు. యజమాని కంట్లో కారం చల్లి బంగారంతో ఉడాయించాడు. శ్రీకాళహస్తి జ్యువెలరి షాప్‌లో ఈ ఘటన జరిగింది. సాదారణంగా ఈ వీధి నిత్యం రద్దీగా ఉంటుంది. పైగా ఈ ప్రాంతానికి అతి సమీపంలోనే పోలీస్‌స్టేషన్ ఉంది. కానీ ధైర్యంగా ఆ దొంగ పనికానిచ్చాడు. తొలుత దుకాణంలోకి వచ్చిన దొంగ నగలు కొనుగోలు చేయడానికి వచ్చానంటూ అక్కడ ఉండే వ్యక్తితో మాటలు కలిపాడు. మెడలో వేసుకునే చైన్ల డిజైన్లను చూపించాలని అడిగి వాటిని చూస్తున్నట్లు నటించారు. మరికొన్ని చూపించమని అడిగాడు. ఒక్కసారి తన జేబులో నుంచి కారంపొడిని బయటకు తీసి కళ్లలో కొట్టాడు. బయట రెడీగా పెట్టుకున్న వాహనంపై పరారయ్యాడు. ఈ దృశ్యాలన్ని సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 'సర్ సయ్యద్ డే' అక్టోబర్ 17న సందర్భంగా

సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ బహాదుర్ :(అక్టోబరు 17, 1817- మార్చి 27, 1898), పరిచయమైన పేరు సర్ సయ్యద్, భారతీయ విద్యావేత్త, రాజకీయ నాయకుడు, ఇస్లామీయ సామాజిక సంస్కర్త, నవీన భావాలు గలవాడు. ముస్లిం సమాజంలో విద్యావ్యాప్తి కొరకు అహర్నిశలూ కఠోరంగా కృషిచేసిన ఘనుడు. మహమ్మదన్ అంగ్లో ఓరియంటల్ కాలేజీని స్థాపించి దాన్నే అంచెలంచెలుగా అలీఘర్ ముస్లిం యూనివర్శిటీగా తీర్చిదిద్దిన ధీశాలి. ఇతడి దూరదృష్టి మూలంగానే ముస్లిం సమాజంలో విద్యాపరంగానూ రాజకీయంగానూ ఎదుగుదలకు ఓ వేదిక ఏర్పాటైంది.

## రాజధాని క్లాసిఫైడ్స్

తుళ్ళూరు
ఎస్.ఎమ్(స్టైల్‌ఫర్ మెన్) ట్రైలర్స్
ఫోన్ 9440307123

తుళ్ళూరు
రేమాండ్స్‌ట్రైలర్స్
ఫోన్ : 9492470426

తుళ్ళూరు
రేమాండ్స్‌ట్రైలర్స్
ఫోన్ : 9492470426

తుళ్ళూరు
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :9247171083

తుళ్ళూరు
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : 9581500500

తుళ్ళూరు
శ్రీనివాస మెడికల్ & ఫ్యాన్సీ స్టోర్స్
ఫోన్ : 9849216110

రాయపూడి
చంద్రిక ట్రెడర్స్ నిర్మాణ రంగానికి సిమెంట్, స్టీలు, పైపులు అమ్మబడును.
ఫోన్ : 9908073516

రాయపూడి
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : 9985853188

రాయపూడి
శివ గంగా వాటర్
ఫోన్ : 9618965739

రాయపూడి
శివ గంగా వాటర్
ఫోన్ : 9618965739

రాయపూడి
ఖాజా ఖాదర్ రైస్ స్టోర్స్
ఫోన్ : 9603990791

రాయపూడి
గోపి గోపిక రెడీమెడ్ గార్మెంట్స్
ఫోన్ : 97031 20890

రాయపూడి
చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంక్
ఫోన్ : 08645-244266

రాయపూడి
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ : 9848021898

రాయపూడి
వేణుగోపాల రెడిమేడ్స్ ఫాన్సీ & హెూమ్ నీడ్స్
ఫోన్ : 98483 83650

రాయపూడి
శ్రీ వేంకటేశ్వర ఫుడ్స్ రుచికరమైన భోజనం
ఫోన్ : 76759 70341

మందడం
ఎస్.ఆర్.కె.గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

మందడం
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
ఫోన్ : 8008685824

మల్కాపురం
స్వాగత్ మెస్ ప్యూర్‌వెజ్
ఫోన్ :90329 58580

చినకాకాని
ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ & జనరల్ హాస్పిటల్
ఫోన్ : 08645-230101

ఐనవోలు
విఐటీ యూనవర్సిటీ
ఫోన్ : 0863 2370444

నీరుకొండ
ఎస్ఆర్ఎమ్‌యూనివర్సిటీ
ఫోన్ : 0863 2343000

మంగళగిరి
శ్రీ పూజిత హెయిర్ అండ్ బ్యూటీ
ఫోన్ : 799301511

మంగళగిరి
శ్రీదుర్గా డిజైనర్స్ (లేడీస్ ట్రైలర్స్)
ఫోన్ : 9959308664

నూతక్కి
కొత్తపల్లి రామయ్య చారిటబుల్ ట్రస్ట్ నూతక్కి గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా,
సెల్ : 9182155644

వెలగపూడి
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగాని కిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లుఅమ్మబడును.
ఫోన్ : 9640811333

మంగళగిరి,
అరుణోదయ హెచ్.పి. గ్యాస్ఏజన్సీ హుస్సేన్ కట్ట వద్ద, 9848111905

సాగర్ బోర్ వెల్స్
సరసమైన ధరలకు మీరు మేచ్చే విధంగా మీ నీటి అవసరాలను తీచ్చేందుకు 4 3/4, 6 1/2, రొటరీ, రిగ్గ్ బోర్లు వేయబడును
ప్రొ॥ మల్లవరపు రమేష్ బాబు
మంగళగిరి
7981075683,

విజయవాడ
నవీన డెంటల్ & ఇంప్లాంట్ కేర్
ఫోన్ : 7893187172

విజయవాడ
న్యూఫేస్ కీనిక్, డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

విజయవాడ
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి
డా॥ రెహమాన్
ఫోన్ : 0866-2475087

విజయవాడ
శ్రీమానస సైకియాట్రిక్
డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

విజయవాడ
ఆంధ్ర హస్పటల్,
డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

విజయవాడ
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం లిమిటెడ్
ఫోన్ : 0866-2452129

విజయవాడ
స్టార్స్ ఆటోమొబైల్స్
ఫోన్ : 9848518117

గుంటూరు
న్యూసిటి లింబ్ సెంటర్
ఫోన్ : 9951066705

గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటన దారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.
- మేనేజర్

ప్రకటనలకు సంప్రదించండి
9440662699




Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2019-21, Cell 94406 62699, Email : rajadhanivartalu1@gmail.com